ANDHRA PRADESH

రవాణా సమాచార్

RAVAANA SAMACHAR

A TELUGU TRANSPORT MONTHLY

సంపుటి 6
సంచిక 9
సెప్టెంబరు
1963

रवाणा समाचार

సాలుచందా 3 రూపాయిలు

విడి 25 న.పై ప్రతి

గ్రామ్సు: "ఎవర్‌గ్రీన్" ఫోను: 1111

రాజు మోటార్ స్టోర్సు

అన్ని రకముల జీపు, మరియు ల్యాండ్‌రోవరు కార్ల సామానుల స్పెషలిష్టు

గవర్నరుపేట,

విజయవాడ-2.

ఫోను : 1259 గ్రామ్సు : ప్రెసిషన్

దుర్గా డీసెల్ హౌస్ (రిజిష్టర్డు)

మైకో-బాష్ సర్వీస్ ఏజంట్సు

గోపాలరెడ్డి రోడ్, **విజయవాడ-2.**

పెర్కిన్సు	మెడోస్	డేవిడ్ బ్రౌన్	లిష్టర్
బెంజి	ఫోర్డ్సన్	బ్లైలారన్	సిడ్లీ
లేలెండ్	ఫెర్గూసన్	పెట్టర్	నేషనల్

పైన తెలియపర్చిన డీసెల్ ఇంజన్ల పంపులు, పవర్ కేలిబ్రేషన్, అరుగుదల తక్కువగావున్న పాత నాజిల్సు రీ కండీషనింగ్, ఆధునిక యంత్రములపై అనుభవంకల పనివారిచే ఆటోమొబైల్ ఇంజనీరు పర్యవేక్షణక్రింద సకాలంలో చేయ్యబడును.

మైకో - బాష్ ఎలిమెంట్సు, నాజిల్సు, ఫిల్టర్సు మా వద్ద సరసమైన ధరలకు లభించును.

ANDHRA PRADESH
HYDERABAD.

సంపుటి 6

సంచిక 9

ఫోన్ నెం.

1087

రిజిష్టర్డ్ నెం.

A-103

ధరల నదుపులో

ఉంచేందుకు

సహాయపడండి.

* * *

దేశరక్షణకోసం

పొదుపుచేయండి.

ఎడిటర్ : జిల్లేపల్లి భాస్కరరావు.

శ్రీ శోభకృత్ నామ సంవత్సర భాద్రపద శు॥ త్రయోదశి ఆదివారం **1—9—63**

భక్తిత్యాగాలు - జ్ఞాన వైరాగ్యాలు.

మానవుని మనుగడలో ఉత్కృష్టస్థితి పొందటానికి, తన సమస్యా పరిష్కారాలకు భక్తి - త్యాగాలు మొదటి మెట్లౌతాయి. భక్తివల్ల ప్రవృత్తి యేర్పడి త్యాగానికి దోహదంకల్గిస్తుంది. త్యాగం వలన విషయపరిశీలనలో నగ్నసత్యపు లోతులు గోచరిస్తాయి. యీ పరిజ్ఞానమే వైరాగ్యసాధనకు, పరహితాభిలాషకూ, నాందీభూతమై మానవుని వుత్కృష్ట స్థాయిలో వుంచ గలుగుతాయి.

అభివృద్ధిని అందుకునే ఎవ్వరి ప్రయత్నానికయినా, అడ్డంకులంటూ కొన్ని కలగక మానవు. దీనిని ప్రకృతిసహజంగానే మనం వూహించవచ్చు. యీ అడ్డంకులకు కారణం మన ప్రవర్తనా పరిశీలకులయిన ఆప్తులఅనవసర ప్రమేయమే అని కూడా గుర్తించవచ్చు.

ఇండియా —చైనా యీ రెండూ సరిహద్దు రాజ్యాలు, మానవసంపత్తి మహోదయ చిహ్నముగా వ్యవస్థీకరించుకోగల స్తోమతు గల దేశాలు. రెండుదేశాలూ తమకున్న కొద్ది అవకాశపు పరిస్థితిలో ఆధిక్యతను సంపాదించుకొనేందుకు తమప్రజలఅవస రాలు తీర్చుకొనేందుకూ ప్రయత్నాలుసాగిస్తున్నాయి. వీరిఅభివృద్ధికి అంతరా

యంగా వారికీ వీరికీ ఐనవాకే అనేకవిషయాలపై వ్యాఖ్యానాలుసాగించి విపరీతాన్ని సృజించారు. ఈఅభూతకల్పనల ఆధారమే పరిహద్దుతగాదాగా పరిణమించింది. అదునుకై యెదురుచూచే అనేకమంది మనకాప్తులుగానే వుంటూ భేదాలను పెంచేశారు. కొంతమంది బైటపడి కత్తులు కూడా కట్టారు. ఇదిట్లావుంటే మనదేశంలో అధికార వికేంద్రీకరణకై ఆలోచనలు సాగించి ప్రజాస్వామ్యపాలనను పునరుద్ధరింపదలచిన నెహ్రూనాయకునిపై పార్టీలోపాలనే ప్రళయభూత తాండవాన్ని పురిగొల్పారు కొందరు స్వార్థపరులు గోరంతలు కొండంతలు చేసి అధికారాన్ని పొందాలనుకొనే వీరు మన పండితునిపై ప్రయత్నపూర్వకంగా అవిశ్వాసాన్ని ప్రకటించారు. దిగినవాడికిగానీ లోతు తెలియదుకదా! గట్టుమీద వాడెన్నిగంతులయిననూ వేయవచ్చు.

ప్రధానినెహ్రూనాయకత్వంక్రింద కాంగ్రెసు పార్టీకేయిదొకపరీక్షగామారింది. దాంతో మన దేశనాయకులలో వుత్తములు దేశముపట్లా, ప్రజకపట్లా, తమభక్తినీ, విశ్వాసాన్నిప్రదర్శింపవలసివచ్చి అధికారవిరమణచేసి దేశసేవకుతిరిగికంకణం కట్టేరంటేమాతృభూమియందు వారికుండేభక్తియీ, సాహసాన్నీ త్యాగాన్నీకలిగించిందంటేఅతిశయోక్తి లేదు ఎదిరిశక్తులయొక్క విమర్శనేటి దేశపరిస్థితులపరామర్శ వారికినిజంగా జ్ఞానోదయమే కలిగించినది. ఆజ్ఞానోదయమే వారిలో వైరాగ్యదృష్టినిపెంపొందించిదేశ సేవకైపరహితార్థచింతనాదృష్టికల్పించింది.

అదే విధంగా రవాణా పరిశ్రమలోకూడా, పరిశ్రమదారులూ, పనివారూ, తమవిధ్యుక్తనిర్వహణలో భక్తివిశ్వాసాలతో సేవాకైంకర్యసాధనకు పూనుకొని పరిశ్రమాభివృద్ధికై విజ్ఞానసముపార్జనచేయటానికి ముందడుగు వేయాలి. మనుగడమాత్రమే వారికి ముఖ్యవిషయమైవుండరాదు. అభ్యుదయపు అవధుల నందు కొనేందుకు ప్రయత్నపు పోకడ గాలిపటాల ఆటకాకూడదు. కాలమానపరిస్థితుల గమనికలో కలిగిన స్థోమతు కూడగట్టుకొని తమపనియందూ, పరిశ్రమయందూ భక్తివిశ్వాసాలను చూపించి త్యాగనిరతితో విషయవిమర్శనా విజ్ఞానాన్ని సంపాయించి ఆ వైజ్ఞాన ప్రబంధ పరిశీలనలో వైరాగ్య రసాస్వాదన చేయగల్గి వుత్కృష్టమైన ఆదర్శాభివృద్ధి నందుకోటానికి పరహితార్థ ప్రవృత్తితో సాగే విధినిర్వహణ మాత్రం మరిచిపోతగింది కాదు. జాతి వ్యతిరేకచర్యలను నిరోధించి దేశసేవాకంకణ బద్ధులై స్వశక్తిని పుష్టికరంగా చేసుకొని దేశరక్షణ కార్యక్రమంలో మనమందరం పాల్గొని చైనాసవాల్‌ను ఎదుర్కొంటూ ప్రణాళికా పురోగతిని సాగించితీరాలి.

రవాణాసమాచార్

ఆంధ్రప్రదేశ్ నందు తెలుగులో ప్రచురింపబడు ఒకే ఒక రవాణా సమస్యలకు సంబంధించిన మాసపత్రిక.

సంవత్సర చందా రు 3-00
విడిప్రతి- న.పై. 25

ఆంధ్రప్రదేశ్ యందన్ని
"హిగిన్ బాథమ్స్"
రైల్వేబుక్‌స్టాల్సులోను, లోకల్ బుక్‌స్టాల్సులోను దొరకును.

ఏజంట్లులేని ప్రదేశమంగు ఏజంట్లు కావలెను.

'రవాణా సమాచార్' విజయవాడ2.

ఆంధ్ర ప్రదేశ్ ట్రాన్సుపోర్టు కమీషన్‌గార్కి విజయవాడ క్యాంపులో కృష్ణాజిల్లా లారీ ఓనర్సు ఎసోసియేషన్ వారిచ్చిన

మెమోరాండము.

గతకొద్ది సంవత్సరాలలోనే రాష్ట్రంఅంతటా లారీలసంఖ్య హెచ్చినది. రాష్ట్రంలో రోడ్లపరిస్థితి నానాటికి దిగజారిపోతున్నది. పన్నులురోడ్డురవాణా శకటాలపై అధికంగా వసూలు చేయబడినా రోడ్లదుస్థితి యధాస్థితిగానే యున్నది. లారీయజమానులు చాలనష్టాన్ని, చెడ్డరోడ్లపై బండ్లు నడుపవలసివచ్చుటవలన పొందుచున్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు లారీరవాణా పరిశ్రమను అభివృద్ధి చేయాలనే ఆకాంక్షిస్తున్నారు. కానీ ఆ అభివృద్ధికై తీసుకొనబడే చట్టబద్ధమైన చర్యలు మాత్రం విపరీతవ్యాఖ్యానాలకు వైపరీత్యాలకూ దారితీస్తున్నాయి. రాష్ట్రీయ, రాష్ట్రాంతర రవాణాసౌలభ్యాన్ని కుంటుపడచేసేందుకు అనేక అభ్యంతరాలను సూచిస్తూన్నాయి. అంచేత మద్రాసు మైసూరు ప్రభుత్వాలవలె ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకూడా రాష్ట్రమంతటా తిరిగేందుకు లారీలకు అనుమతి లభించడం ముఖ్యమైన విషయం.

పరస్పర వొప్పందపు షరతులపై ఒకే ఒక టాక్సునకు మద్రాసు రాష్ట్రప్రభుత్వం రెండువేల

లారీలవరకు మద్రాసురాష్ట్రంలో తిరుగనివ్వవలసియున్నా అట్టిఅవకాశాన్ని పూర్తిగా కలుగనివ్వలేదు. పైగా 1963 ఏప్రిలు మేనెలనుంచీ సర్ఛార్జి కడితేగాని లోగడగలపర్మిట్లు రెన్యూచేయమంటూ తగాదాలు లేవదీశారు. లోగడ మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రరాష్ట్రంలో ఆంధ్రరాష్ట్రపు లారీలకు పర్మిట్లిచ్చే టప్పుడు పర్మిట్ లేడన్ వైటు నిర్ణయించారు. దానిప్రకారంగా యీనాడు కూడా బరువులుచేరవేసే బండ్లను మద్రాసు పోలీసుఅధికారులు నిలిపి వారిరాష్ట్రంలో క్రొత్తగా అమలులోనికివచ్చిన టాక్సేషన్ యాక్టు ప్రకారం ఎక్కువపన్ను వసూలుచేయడానికి పూనుకుంటున్నారు. ఈఅతిదారుణమైన విషయం కాబట్టి యీపై అన్యాయాలు త్వరలో నివారింపబడేటట్లు చూడాలి.

ఆంధ్రప్రదేశ మోటారు వెహికిల్సు టాక్సేషన్ యాక్టు.

1-4-63నుండి అమలులోకి తేబడిన యీక్రొత్త టాక్సేషన్ చట్టం పరిశ్రమదారులకుగానీ ప్రజలకుగానీ సన్నిహితంగా అర్థమయేట్టు చేయబడలేదు. ఏప్రియల్ మొదటివారంలో ఆపివేయబడే మోటారుబండ్ల విషయంలో స్టాపేజి ప్రొసీజరు తెలుపబడలేదు. నిర్ణీతమైన క్రమణికలో లేవంటూ ప్రతిరీజినల్ ట్రాన్స్పోర్టు ఆఫీసువద్దా పెనాలిటీలూ వసూలుచేయటం సాగించారు. 1-4-63 నాటికి ముందే స్టాపేజిలోవున్న బండ్ల విషయంలోనూ లోగడనుండీ పర్మిట్లులేక ఆగివున్న బండ్లవిషయంలోనూ కూడా పెనాలిటీలు వేసి డిమాండ్లు సిద్ధంచేసి యుంచారు. అంతే ఆపరేటర్లకుపన్ను వసూలువిధానం అర్థంకాదు కాబట్టి అనవసరంగా తమ ప్రాతినిధ్యంకొరకు అధికార జులుము వుపయోగించే అలవాటులో డిమాండ్లను సృష్టించి పరిశ్రమదారులను నష్టపరచాలని ప్రయత్నించారన్నమాట. ప్రభుత్వమంటే ప్రజలేనన్న విషయాన్ని మర్చిపోయి ప్రభుత్వాని కిదోలాభంచూపిస్తామనే నాటకమాడి తమ అధికారాన్ని దుర్వినియోగపర్చి ప్రభుత్వాధికారులు ప్రభుత్వపు చట్టాలను ప్రజల్లోప్రచారం చేసి ప్రజలు చట్టబద్ధంగా నడుచుకొనేట్లు చూడాలిగానీ చట్ట అనుసరణ కార్యక్రమంతో ప్రజలనెత్తిన పన్నులబరువు అధికంచేసిరుద్దటం వల్ల పరిశ్రమలూ వ్యవస్థలూ దెబ్బతింటాయని మాత్రం గ్రహించలేకపోయారు. యీవిధంగా వేయబడిన పెనాలిటీలనుండి పరిశ్రమదారులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి.

క్రెడిట్ సర్టిఫికేట్లు.

గత సంవత్సరం, సంవత్సరంన్నర నుండి రవాణాధికారులు, సబ్ ట్రెజరీ ఆఫీసర్లనుండి పొందే క్రెడిట్ సర్టిఫికెట్ల విషయంలో పేచీపెట్టటం పరిపాటి అయింది. ఒరిజనల్ చలానాలు పోవటం తటస్థపడితే వాటిస్థానే పొందే క్రెడిట్ సర్టిఫికేట్లు చెల్లటంవల్ల అవినీతిని పెంచటమే కాకుండా పరిశ్రమదారులచేత తిరిగితిరిగి ఒకే పనికి రెండు దఫాలుగా సొమ్ము చెల్లించేటట్లు చేస్తున్నారు. ఇది చట్టవిరుద్ధమైన చర్యకాక పరిశ్రమకు తీరని గొడ్డలిపెట్టు

కేసులూ, పెనాలిటీలు, పోలీసువారి చర్యలు.

మోటారుచట్టంలో పనివారుచేసే కొన్ని తప్పులకు ఓనరు శిక్షింపబడటం ధర్మవిరుద్ధమే గాక అశాస్త్రీయంగా కన్పిస్తోంది. లారీలమీద

(తరువాయి 27 వ పేజీలో)

సరిహద్దులను కాపలా కాస్తున్న మన జవాన్లు

నిరంతర అన్వేషణ, అత్యంత జాగరూకత, యెట్టిపరిస్థితినైనా ఎదుర్కొనే సంసిద్ధత, మన సుదీర్ఘమయిన, దుర్గమమయిన సరిహద్దులను కాపలా కాస్తున్న సైనికుల ప్రధానవిధి బాధ్యతలు.

లఢక్, నేఫా, తదితర ప్రాంతాలు దుర్గమమయినవయినా వారు జంకరు. ఐదువేల అడుగులనుండి పద్ధెనిమిది వేల అడుగుల యెత్తుగల ప్రాంతాలు గాని, కొరుక్కుతినే చలిగాని, మంచు వర్షం, కీకారణ్యాలు, దారితెన్ను లేని పర్వతాలు వారిని అడ్డుపెట్టవు.

జవానులను ఆ ప్రాంతాలకు పంపేముందే వారికి అక్కడి పరిస్థితులు అలవాటు అయ్యేందుకు శిక్షణ యిస్తారు. దూరదూరంగా విసిరేసినట్లున్న స్థావరాలలో చెక్కుచెదరకుండా నిలవగలగడానికి వారి పట్టుదల, స్థిరసంకల్పం, శరీర దారుఢ్యం, సహనశక్తి ప్రధానకారణాలు.

దేశంలోని వివిధప్రాంతాలకు చెందిన గ్రామాలనుంచి క్రొత్తగా తీసుకున్న రిక్రూట్లకు వివిధ రెజిమెంటల్ కేంద్రాలలో ఆరునెలలు శిక్షణపొందినమీదట సకలహంగులు గల సైనికులవుతారు. యుద్ధరంగశిక్షణ, ఆయుధశిక్షణ శిబిరజీవితశిక్షణయిస్తారు. అంతటితో ఆగదు ప్రత్యేకంగా కొందరినియెంచి వారికి అభ్యాసాలు, యుద్ధతంత్రం మొదలయినవాటిలో శిక్షణ యిచ్చి కరుకు జీవితానికి అలవాటు చేసి, నిర్వహింపవలసిన బాధ్యతలను బోధిస్తారు.

ఇంత కఠినమయిన శిక్షణకుతోడు వినోద కాలక్షేపం కూడా వుంటుంది. లోపలఆడేఆటలు బహిరంగ ప్రదేశాలలో ఆడేఆటలు వుంటాయి. ఆకాశవాణి సాయుధదళాలప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. జవానులకు రేడియో సెట్లు యిస్తారు. ముందు ప్రాంతాలలో ఫిల్ముప్రదర్శనలు వినోదకార్యక్రమాలు ఏర్పాటుచేస్తారు. వార్తాపత్రికలు, బొమ్మలపత్రికలు వారికోసం విమానాలలో పంపుతారు. కట్టుదిట్టమయిన, సమగ్రమయిన తపాలాసర్వీసు వుంది. ఇండ్లకు ఉత్తరాలు వ్రాస్తూ జవాబులు పొందుతూ వుండవచ్చు. వీలయినప్పుడు వార్షిక శలవు మంజూరు చేస్తారు.

సైనికశాఖ మన జవానులకు సర్వవిధాలా సహాయపడుతూ వుంటుంది

దేశంలో తంతి తపాలా సౌకర్యాల దినదినాభివృద్ధి

ప్రజలకు తంతి తపాలా శాఖలో వున్నంత విస్తృతంగా సంబంధాలు మరే యితర ప్రభుత్వ శాఖలోనూ బహుశా ఉండవు. తంతి తపాలా కార్యాలయాలలో ప్రతి ఒక్కరికీ యించుమించు నిత్యమూ పని వుంటూనే వుంటుంది. వారితో పనిలేనివారు చాలా అరుదుఅని చెప్పవచ్చును. అందుకే, తంతి తపాలాశాఖ స్వీయవిధి నిర్వహణలో ప్రత్యేక బాధ్యతను నిర్వహించవలసి వుంది.

తంతి తపాలా శాఖ కార్యభారాన్ని క్రింది వివరాలను బట్టి తెలుసుకోవచ్చును.

1962–63 లో దేశంలో పోస్టాఫీసులు రిజిస్టరు చేయబడని 461.3 కోట్ల టపాలను, రిజిస్టరు చేయబడిన 14.04 కోట్ల టపాలును బట్వాడా చేశాయి. 4.23 కోట్ల తంతి వార్తలను పంపాయి. సమీపకాలంలో ట్రంక్ టెలిఫోను పిలుపుల సంఖ్య 4.24 కోట్లు. 1962-63 వ సంవత్సరం ఆఖరు టెలిఫోను కనెక్షన్ల సంఖ్య 5,°6 000.

భావి అభివృద్ధికి ప్రణాళికలు.

దేశంలో తంతి తపాలా సౌకర్యాలను అతి వేగంగా అభివృద్ధి చేస్తున్నారు. అందుకుగాను, తంతి తపాలా శాఖకు చెందిన వివిధ విభాగాలు భావి అభివృద్ధికి ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేస్తున్నాయి. తృతీయ పంచవర్ష ప్రణాళిక నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ఒక వైపున కృషి జరుగుతూ వుండగానే, మరో వైపున భవిష్యత్తులో దేశావసరాలను గురించిన పరిశీలన జరుగుతోంది.

అత్యయ పరిస్థితి.

మన దేశంపై చైనా ద్రోహబుద్ధితో దాడి జరపడం, జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించబడడంలో, తంతి తపాలా శాఖ పనికి ఎడ తెరిపి లేకుండా పోయింది తంతి తపాలాశాఖ సిబ్బందికి యిది గొప్ప సవాలు.

అతి స్వల్పకాలంలో ఆ నల్పమైన కార్యభారాన్ని వహించ వలసివచ్చింది. సాధన సామగ్రులకూ, సిబ్బందికీ కొరతగా వున్నా, రవాణా సౌకర్యాలు చాలినంతగా లేకిపోయినా, రక్షణ శాఖ యొక్క, తదితర శాఖల యొక్క అవసరాలను పూర్తిగా తీర్చగలగడం తంతి, తపాలా శాఖ సిబ్బంది సమర్థతకూ, కర్తవ్య పరాయణతకూ ప్రబల నిదర్శనం. దేశంలో లభించని సాధన సామగ్రులను తంతి తపాలా శాఖ ఉత్పత్తి చేయడం ప్రారంభించింది ఉత్పత్తి కార్యక్రమం చురుకుగా సాగుతోంది. మారుమూల ప్రాంతాలలోనూ, దుర్గమ ప్రాంతాలలోనూ సాధన సామగ్రులను అమర్చే కార్యక్రమం నిర్ణీతప్రకారం పూర్తి చేయబడింది.

స్వాతంత్ర్య సిద్ధి అనంతరం, గ్రామసీమలలో తగినంతగా తపాలా సౌకర్యాలను కల్పించే విషయమై యీ శాఖ కృషి కేంద్రీకరించింది. కొంత పరిమితి వరకూ నష్టంవచ్చినాసరే రెండు వేలు లేదా అంతకుమించిన జనాభాగల ప్రతి గ్రామంలోనూ తపాలా కార్యాలయాల నేర్పాటు చేయాలని ప్రభుత్వం విధానం రూపొందించింది. మొదటి రెండు ప్రణాళికలలో జరిగిన కృషి ఫలితంగా దేశంలో పోస్టాఫీసుల సంఖ్య

1947 ఆగస్టు 15 సం॥ 22, 116 నుంచి 1961 ఏప్రియల్‌లో 77 వ, 273 కీ, 1963 లో 88, 358 కీ హెచ్చింది. 1947 ఆగస్టు 15 న దేశంలో ప్రతి 57 చదరపు మైళ్ళకూ, 16, 134 మందికీ, ఒక పోస్టాఫీసు వుండగా, 1963 ఏప్రిల్ లో ప్రతి 14.4 చదరపు మైళ్ళకూ. 4,000 మందికీ ఒక పోస్టాఫీసు వుంది.

తపాలా కార్యాలయాల సంఖ్య యితర దేశాలలోకన్న ఇండియాలోనే హెచ్చు. క్రింది పట్టిక చూడండి.

దేశం పేరు :	పోస్టాఫీసుల సంఖ్య	ఒక్కొక్క పోస్టాఫీసుకూ జనాభా	ఒక్కొక్క పోస్టాఫీసుకూ విస్తీర్ణం. (చదరపు కిలోమీటర్లు)
1. ఆస్ట్రియా	8,179	1,204	942
2 అమెరికా	36,308	4,882	254
3. బ్రిటను	24,937	2,065	9.87
4 కెనడా	11,305	1,542	862
5. జపాను	15,971	5,760	26,78
6. ఇండియా	88,058	4,988	37,3

-: తృతీయ ప్రణాళిక :-

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 20 వేల క్రొత్త పోస్టాఫీసులను ఏర్పాటుచేయాలని తలపెట్టబడింది. అప్పుడే క్రొత్తగా పదివేల పోస్టాఫీసులను నెలకొల్పారు ఇప్పుడు దేశంలో 88,653 పోస్టాఫీసులున్నాయి వాటిలో 79,695 పోస్టాఫీసులు గ్రామప్రాంతాలలో వున్నాయి. తృతీయప్రణాళిక ఆఖరునాటికి దేశంలో ఒకలక్ష పోస్టాఫీసులుండాలన్న లక్ష్యం సిద్ధించగలదని ఆశించబడుతోంది.

స్వాతంత్ర్యసిద్ధి అనంతరం పోస్టాఫీసులు బట్వాడా చేసిన టపాలు చాలా హెచ్చింది. 1947 – 48 లో పోస్టాఫీసులు సాలుకు 2 3 0 కోట్ల టపాలును బట్వాడా చేయగా యిప్పుడు సాలుకు 461.5 కోట్ల టపాలు బట్వాడా అవుతోంది. అంటే పెరుగుదల నూటికి నూరువంతు లన్నమాట.

వీలైనన్ని హెచ్చు గ్రామాలలో క్రమబద్ధమైనటపా బట్వాడాను ప్రవేశపెట్టాలని తంతితపాలాశాఖ తలపెట్టింది. ఇప్పుడు దాదాపు 3 లక్షల గ్రామాలలో క్రమబద్ధమైన దైనందిన టపా బట్వాడా జరుగుతోంది.

టెలి కమ్యూనికేషన్ల సౌకర్యాలు

స్వాతంత్ర్యావతరణానంతరం పదహారేండ్లలో దేశంలో టెలి కమ్యూనికేషన్ల విస్తరణ కార్యక్రమం గణనీయమయిన ప్రగతి సాధించింది. పంచవర్షప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలు సాధించబడ్డాయి. దేశంలో తంతికార్యా

లయాల సంఖ్య 1947 లో 4,348 నుండి 1963 లో 7,420 కి పెరిగింది. 1947 లో దేశంలో 403 టెలిఫోన్ ఎక్స్ఛేంజిలు మాత్రమే వుండేవి. కాని యిప్పుడు వాటి సంఖ్య 1,865 కి హెచ్చింది. టెలిఫోనులసంఖ్య 96,182 నుండి 5,93,546 కి పెరిగింది.

తృతీయ ప్రణాళికా ప్రగతి.

తృతీయ ప్రణాళికా కాలంలో మరోమూడు లక్షల టెలిఫోనులనూ, 1200 కొత్త ఎక్స్చేంజీలనూ ఏర్పాటు చేయాలని లక్ష్యం నిర్దేశింప బడింది. 1963 మార్చి వరకూ కొత్తగా 1,20,507 టెలిఫోనులూ, 404 కొత్త ఎక్స్చేంజీలూ, ఏర్పాటు చేశారు.

తృతీయ ప్రణాళికా కాలంలో మొత్తం 2,75,000 ఆటోమేటిక్ ఎక్స్చేంజీ లైనులనూ 75,400 యితర ఎక్స్చేంజీ లైనులనూ వేయాలని తలపెట్టబడింది. ఈ కార్యక్రమం క్రమాను గతిలో సాగుతోంది. రేడియో టెలిఫోను సౌకర్యాలను పెంపొందించారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో కోయాక్సల్ కేబుళ్ళను వేసే పని ప్రారంభించారు. తృతీయ ప్రణాళికా కాలంలో కూడా ఆ కార్యక్రమం కొనసాగుతోంది. ఢిల్లీ- కలకత్తాలమధ్య యీ కేబుళ్ళు వేసే పని పూర్తయింది. బొంబాయి, ఢిల్లీ సెక్షనులో పని చురుకుగా సాగుతోంది. బొంబాయి- మద్రాసు, మద్రాసు - కోయంబత్తూరు ఢిల్లీ- జలంధర్, బొంబాయి- నాగ

పూర్ సెక్షనులలో తృతీయ ప్రణాళిక ఆఖరు నాటికి యీ కార్యక్రమం పూర్తవుతుంది.

తృతీయ ప్రణాళిక ప్రారంభమవటానికి పూర్వం దేశంలో 320 వి. ఎఫ్. టి. సర్క్యూటులున్నాయి. తృతీయప్రణాళికా కాలంలో మరో రెండువేల సర్క్యూట్లను ఏర్పాటు చేయాలని తలపెట్టబడింది. వీటిలో 767 సర్క్యూట్లను 1963 మార్చి నాటికి ఏర్పాటుచేశారు. వీటిలో కొన్ని పాత సర్క్యూట్ల స్థానంలో వేయబడినందున తృతీయ ప్రణాళికా కాలంలో కొత్తగా నెలకొల్పిన ఎక్స్ఛేంజీల సంఖ్య 530.

బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు నగరాలలో టెలెక్స్ సౌకర్యాలను యీమధ్య అంటే 1963 జూన్ 24 వ తేదీన ప్రారంభించారు. మరికొన్ని కేంద్రాలలో కూడా యీ సౌకర్యాలను కల్పించ తలపెట్టారు. పని చురుకుగా సాగుతోంది.

రెండువేల కొత్త తంతి కార్యాలయాలను ఏర్పాటుచేయాలని తృతీయ ప్రణాళిక లక్ష్యం. 1963 మార్చి వరకు కొత్తగా 441 తంతి కార్యాలయాలు నెలకొల్పబడ్డాయి.

సాధన సామగ్రిల కొరతవల్ల పబ్లిక్ కాల్ కేంద్రాలనూ, తంతి కార్యాలయాలనూ ఏర్పాటు చేసే పని అంత చురుకుగా సాగలేదు. ఈ కొరతను తీర్చేందుకూ, దేశంలో ఆ సామగ్రిలను ఉత్పత్తిచేసేందుకు అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ నద్దనుంచి అప్పుతీసుకురావడానికి కృషిజరుగుతోంది ఈకృషిఫలించి ఆ సంస్థ ఋణ సహాయం లభిస్తే తృతీయప్రణాళికలో తంతి తపాలాశాఖకు నిర్దేశించబడిన లక్ష్యాలు సాధించబడతాయి. కొన్ని సందర్భాలలో అధిగమించబడతాయి కూడాను.

900,000
బాలురకు నిర్బంధ సైనిక శిక్షణ.

రచన :- వై. బి. చవాన్, రక్షణశాఖామంత్రి.

భారత దేశపు యువకులచరిత్రలో ఈయేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని సువర్ణాక్షరాలతో లిఖింపవలసి వుంది. ఎందుకంటే ఈరోజున మన దేశంలో విశ్వవిద్యాలయాలు, కళాశాలలలోని బాలురకు ఎన్. సి. సి. (జాతీయసైనికవిద్యార్థి దళము) శిక్షణ నిర్బంధంచేసే పథకాన్ని ప్రారంభిస్తున్నాము

1963 ఆగస్టు 15 నుండి శరీరసౌష్టవం గల 900,000 మందికిపైన మన యువకులు జాతీయ సైనిక విద్యార్థిదళ సభ్యులుగా సైనికనిర్బంధ శిక్షణను పొందగలరు.

పార్లమెంటు చట్టాన్ననుసరించి 1948 లో యేర్పాటు చేయబడిన ఈ జాతీయసైనిక విద్యార్థి దళచరిత్రలో దీంతో నూతనఅధ్యాయం ప్రారంభమౌతుంది.

క్రిందటేడు మన ఉత్తరసరిహద్దులపైన చైనీయులు దుర్మార్గంగా దండయాత్రజరపటం అందుచేత దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించబడిన తర్వాత ఎన్.సి.సి ని పెంపొందింపవలసిన ఆవశ్యకత అధికమైంది. 1963 ఫిబ్రవరిలో భారతీయ విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు బొంబాయిలో సమావేశమై చేసిన సిఫారసుల ప్రకారము విశ్వవిద్యాలయాలు, కళాశాలలు అన్నింటిలోను నిర్బంధ ఎన్. సి. సి శిక్షణను ప్రవేశపెట్టాలని నిశ్చయించారు.

ఆరంభంలో ఈ పథకం పట్టభద్రులు కానట్టి, శరీర సౌష్టవం గల పురుషవిద్యార్థులకు అనువర్తిస్తుంది. ఈ పథకాన్ని హైస్కూలు విద్యార్థులకు కూడా వర్తింపుచేసే విషయాన్ని ఆ తరువాత విచారిస్తారు.

విద్యార్థుల విద్య, సాంస్కృతిక, క్రీడాకార్యకలాపాలను అడ్డురాకుండా వుండేటట్లు ఈ పథకాన్ని పాఠ్యప్రణాళికతో జతచేయుటమే దీనిలో గల ప్రత్యేక లక్ష్యం. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు పనిచేసే కాలంలో రోజుకు రెండు గంటల చొప్పున వారంలో రెండురోజులలో ఈ శిక్షణ యివ్వబడుతుంది. బోధనకు వినియోగపడే పరికరాలను బోధనాసిబ్బందిని పూర్తిగా వినియోగించుకోవటానికి యిందువలన వీలవుతుంది.

ఈ అత్యవసర పరిస్థితిముందుగూడా సాయుధ బలాలలో తీసికొని ఆఫీసర్లలో నూటికి 50 మందిని ఈ ఎన్. సి. సి యే సమకూరుస్తున్నది. భవిష్యత్తులో యిదియింతకన్న ఎక్కువమందిని సమకూర్చవచ్చును.

బోధకుల కొరతను తీర్చటం

ఎక్కువమంది విద్యార్థులు శిక్షణ పొందుతుంటే బోధకులు అధికంగా అవసరమౌతారు. నిర్బంధ ఎన్.సి.సి శిక్షణను ప్రవేశపెట్టడంవలన యేర్పడిన పరిస్థితిని తట్టుకొనటానికి "బి" "సి"

సర్టిఫికెట్లను పొందిన ఎన్.సి.సి. కేడెట్లను ఇది వరకు వారిని పూర్తికాల పద్ధతిన చేర్చుకోవాలని నిశ్చయించారు. ప్రస్తుతం సేవచేస్తున్న సీనియర్ కేడెట్లను గూడా రోజుకు కొంతకాలం పనిచేసే పద్ధతిన విద్యార్థులకు బోధింపజేయుటానికి గాను వినియోగించుకుంటారు.

నిర్బంధ ఎన్.సి.సి శిక్షణగురించి మొదటిసారి ప్రకటన చేయబడినప్పటి నుంచీ కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు చెందిన ఉపాధ్యాయులు ఎక్కువమంది ఎన్.సి.సి ఆఫీసరులుగా శిక్షణ పొందటానికి ముందుకు వస్తున్నారు. ఈ విషయంలో వారు చూపుతున్న ఉత్సాహం ప్రోత్సాహకరంగా వుంది. క్రిందటి కొన్ని మాసాలలో 3.00 ఎన్ సి సి ఆఫీసర్లు కాంప్టిరోన్ (నాగపూర్ వద్ద) ఆఫీసర్ల శిక్షణ పాఠశాలలోను పురంధర్ లోని (పూనా సమీపంలో) ఎన్.సి.సి పరిపత్తులోను శిక్షణ పొందారు. ఎనిమిది మాండలిక శిబిరాలలో గూడ శిక్షణ యివ్వబడింది.

జె. సి ఒ., ఎన్.సి. ఒ. బోధకులు సుమారు 8000 మంది తక్కువయ్యారు. తగిన మాజీ సైనికులను, ఎన్నికచేయబడిన మాజీ కేడెట్ పట్టభద్రులను నియమించడం ద్వారా ఈ కొరతను తీర్చడమైంది.

విశ్వవిద్యాలయాలు మాత్రమే విద్యార్థులను ఈ నిర్బంధ ఎన్. సి. సి. శిక్షణ పొందనవసరం లేకుండా వినాయించగలవు. ప్రత్యేక కారణాలు వున్నప్పుడే యిలా వినాయించటం జరుగుతుంది. తీవ్రంగా సైనిక శిక్షణను పొందటానికి తగని విద్యార్థులకు ఏదోరూపంలో శరీరవ్యాయామం ప్రవేశపెట్టబడుతుంది.

పట్టభద్రులై ఉన్నతవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు, భారతదేశంలో చదువుతున్న

విదేశీయవిద్యార్థులకు ఈ నిర్బంధ ఎన్. సి. సి. శిక్షణ అనువర్తించదు.

ఎన్. సి. సి. అభివృద్ధి.

పార్లమెంటు చట్టాన్ననుసరించి 1948 లో ఈ జాతీయ సైనిక విద్యార్థి దళం యేర్పాటు చేయబడింది. 1948-49 లో దీనిలో సభ్యుల సంఖ్య 38,158 వుండగా, 1962-63 అంతానికి యిది ౧౦,౬౭,౬౦౦ కు పెరిగింది. వీరిలో సీనియర్ డివిజన్‌కు చెందిన వారు ౧,౮౧,౦౦౦ మంది, ఎస్. సి. సి. రైఫిల్సుకు చెందిన వారు ౬,౬౭,౮౦౦ మంది, జూనియర్ డివిజన్‌కు చెందినవారు ౧,౩౩,౨౫౦ మంది, బాలికల విభాగానికి చెందినవారు ౮౦,౫౫౦ మంది వున్నారు.

విద్యార్థులలో సత్శీలం, సౌభ్రాతృత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందించటమే ఈ ఎన్. సి. సి. ప్రధాన లక్ష్యమైవుంది. విద్యావంతులైన యువకులలో దేశరక్షణ విషయంలో అధికోత్సాహాన్ని పెంపొందింపజేయటం, సాయుధబలాల కొరకు ఆఫీసర్ల రిజర్వును యేర్పాటు చేయటం — యిదే దీని ప్రధాన ఆదర్శం.

వివిధ వయోవర్గాలకు చెందిన విద్యార్థుల వర్తింపచేయటానికై ఎన్. సి. సి. జూనియర్ డివిజన్లు, సీనియర్ డివిజన్లకింద విభజింపబడింది. ఈ డివిజన్లుగూడా సైన్యం, నౌకాదళం, విమానదళం విభాగాలక్రింద విభజింపబడినాయి. పాఠశాలలలో పఠిస్తూ 13 నుంచి 18½ సంవత్సరాలు లోపల వయస్సున్నవారు ఈ జూనియర్ డివిజన్‌లో ప్రవేశించవచ్చును. 26 సంవత్సరాల లోపల వయసున్న కళాశాల, విశ్వవిద్యాలయ విద్యార్థులు సీనియర్ డివిజన్‌లో ప్రవేశింపవచ్చును.

ఈ ఎన్. సి. సి. లోని కేడెట్లకు విస్తృత ప్రాతిపదికపై శిక్షణ యిస్తారు. ఉదాహరణ చెప్పాలంటే, బాలుర సీనియర్ డివిజన్‌లోని సేనా విభాగంలో ఆర్మర్డ్ యూనిటీ శతఘ్నిదళ యూనిట్, పదాతిదళ యూనిట్, సిగ్నల్స్ యూనిట్, ఎలెక్ట్రికల్, మెకానికల్ యూనిట్లు ఇంజనీరింగ్ యూనిట్, మెడికల్ యూనిట్ వున్నాయి. ఇదేవిధంగా నౌకాదళ, విమానదళ విభాగాలలో ఈ రెండు సర్వీసుల తాలూకు వివిధశాఖలలో శిక్షణ సౌకర్యాలు కలుగచేయ బడినాయి.

అవసర పరిస్థితి యేర్పడితే పురుషులు నిర్వహించే సిగ్నలింగ్, మ్యాప్‌రీడింగ్ మొదలైన విధులను కొన్నింటిని విజయవంతంగా నిర్వహించగలిగేట్లుగా బాలికలకు శిక్షణ రూపొందించబడింది. నర్సింగ్‌లో గూడా వీరికి శిక్షణ యివ్వబడుతుంది.

ఆఫీసర్ల శిక్షణా యూనిట్లను ప్రవేశపెట్టటం, 1959 లోజరిగిన పెద్ద అభివృద్ధి. సీనియర్ డివిజనుకు చెందిన ప్రత్యేకంగా ఎన్నిక చేయబడిన కేడెట్లకు వారు సాయుధబలాలలో ప్రవేశించి పనిచేయటానికిగాను తీవ్రంగా శిక్షణ యివ్వటమే దీని లక్ష్యం. ఈ ఆఫీసర్ల శిక్షణా యూనిట్లలో మొత్తం 750 మంది సభ్యులు వుండాలని నిశ్చయించబడింది. ఈ కోర్సును మూడు సంవత్సరాలలో పూర్తిచేయాలి.

ఎన్. సి. సి. రైఫిల్సు.

ఎన్. సి. సి. రైఫిల్సు అన్న కొత్త పథకాన్ని 1660 లో ప్రవేశపెట్టారు. భారత

యుద్ధరంగంలోని మన సైనికులకు వైమానిక సిబ్బంది మద్దతు.

ఆషాఢ మేఘాలను భేదించుకుంటూ ఉత్తర సరిహద్దు దుర్గమ పర్వతప్రాంతాన్ని అధిగమించి ఎంతో ఎత్తుగ ప్రయాణంచేసి మన వైమానిక దళ విమానాలు సరిహద్దులు కాపలా కాస్తున్న జవానులకు సరకులు రవాణా చేస్తున్నాయి.

హెలికాప్టరు విమానచోదకులు ప్రయాణ ప్రమాదాలను సయితం లెక్కచేయక విపత్తులో వున్న వారిని రక్షించడానికి ముందుకు సాగుతూ వుంటారు. ఇతర దేశాలలోని హెలికాప్టరు చోదకులు యింతటి ప్రయాసలు అనుభవించ నవసరం లేదు.

గతసంవత్సరం చైనావారు మన సరిహద్దులపై ఘోర దురాక్రమణ ప్రారంభించినప్పుడు మన వైమానికులు జరిపిన సాహసచర్యలు చిరస్మరణీయమైనవి.

రంగం ఈశాన్య సరిహద్దు ప్రాంతం ఈశాన్య కొసలోగల హెలాంగ్. ఈ గ్రామంలో రెండువారాలపాటు యుద్ధం జరిగింది. రోడ్డుదిగి 10 రోజులు నడిస్తేగాని ఆ గ్రామం రాదు. అక్కడ శత్రుసేనలను ప్రతిఘటిస్తున్న సాహసవంతులైన మన సైనికులు ఆయుధాలేమి, ఆహార వస్తువులేమి ఎల్లా సరఫరా అయాయి! చిన్న విమానాలు మాత్రం దిగడానికి వీలైన ఏర్పాట్లుగల విమానాశ్రయం వుంది. ఆ విమానాశ్రయం మనచేతుల్లో వున్నంతవరకూ, శత్రుసైన్యాలు అలలు అలలుగా వచ్చిపడినా హెలాంగ్ నుంచి మనలను కదల్చలేక పోయినారు. శత్రుశతఘ్నులు ఆ విమానాశ్రయం మీద గుళ్ళవర్షం కురిపిస్తున్నా మనవిమానాలు సరుకులు చేరవేస్తూ తమవిద్యుక్తధర్మాన్ని నెరవేరుస్తూనే వున్నాయి. హెలాంగ్‌ను రక్షిస్తున్న మన సయినికులు అత్యధికసంఖ్యలోవున్న చైనా సయినికులతో పోరాటం సాగిస్తూనే వచ్చారు. వైమానిక దళం వారికి బాసటగా నిల్చింది.

సైన్యంలోని రైఫిల్ రెజిమెంట్ల పద్ధతిలో ఈ పథకం రూపొందించబడింది. అత్యవసర పరిస్థితి యేర్పడిన తర్వాత ఎన్. సి. సి. రైఫిల్స్ సంఖ్యను 400,000 పైగా పెంచాలనీ, ఆవిధంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో శరీరసౌష్ఠవంగల విద్యార్థులందరినీ (పురుషులు) దీనికిందకు తీసుకురావాలని నిశ్చయించబడింది.

నిర్బంధ ఎన్. సి సి. శిక్షణ ప్రవేశపెట్టబడినందున యికముందు అభివృద్ధి ఎన్. సి సి. రైఫిల్సులోనే ముఖ్యంగా జరుగుతుంది కాబట్టి సీనియర్ ఎన్. సి సి. రైఫిల్సు శిక్షణార్థుల సంఖ్య 900,000 కు మించుతుందని అంచనా వేయబడింది.

కళాశాలలు,విశ్వవిద్యాలయాలలో దాదాపు 1,200 000 మంది విద్యార్థులు వున్నారని అంచనా వేశారు.

సరుకులు మోసే గాడిదలు సైతం కాలుపెట్ట లేని దుర్గమ ప్రాంతం గుండా అనేక రోజులు కాలినడకను మనస్థావరం చేరుకోవాలి పోరాటంలో దెబ్బతిన్న క్షతగాత్రులను మన హెలికాప్టర్లు మన స్థావరానికి చేర్చేవి. హెలికాప్టర్ల రాకచూచి శత్రుసైనికులు తుపాకి గుళ్ళ వర్షం కురిపించేవారు. హెలికాప్టరు దెబ్బతిన్నా ప్రయాణం చేసే స్థితిలో వున్నందున సురక్షితంగా స్థావరానికి తిరిగి వచ్చేది. దానిని బాగు చేస్తుండగానే యింతలోకి ప్రాణరక్షణ కోసం పిలుపు రానే వచ్చేది. మార్గమూ దుర్గమం చీకటి పడుతోంది. సైనికోద్యోగి ఒక గుడ్డి బ్యాటరీలైటు చూపితే, ఆ హెలికాప్టరు ప్రయాణం సాగించేది తిరుగు ప్రయాణం సమయానికి రాత్రిఅయేది. క్షతగాత్రులైన జవానులు చికిత్స లేకుండా ఇంకొకరోజు వుండగలరా? సమయస్ఫూర్తి, సమధికోత్సాహంగల చోదకుడు ఆ చిన్న బ్యాటరీ లైటు ఎరువు పుచ్చుకుని తనమోకాళ్ళ సందున పెట్టుకుని విమాన యంత్రాలను చూస్తు, నక్షత్రాల వెలుగుతో స్థావరానికి చేరుకునేవారు.

సరిహద్దు ప్రాంతం వైపు వెడదాం. శ్రీనగర్ నుంచి లెహెకు ప్రయాణం చాల కష్టం ఇరుకు లోయలోంచి అటు యిటూ కూడ విమానం రెక్కమాత్రం సరిగాపట్టే చోటులో ప్రయాణం చేస్తూ వుంటే పిడికిలి అంతటి చిన్న మబ్బులడ్డం వచ్చి దారికప్పేసేది. అప్పుడు విమానం వెళ్ళ గలిగినంత ఎత్తున ప్రయాణం చేసేది.

ప్రపంచానికి కప్పు అనదగిన మనహిమాలయ ప్రాంతాన్ని కాపాడటానికి మన సైనికు లందరు ఈ విమాన శ్రేణి బాసటగా వుంది అత్యవసర సరుకులు సప్లై, క్షతగాత్రుల చేరవేత మొదలైన సాహస కార్యాలను అతి సమర్థంగా నిర్వహించాయి.

మన వైమానిక దళ శౌర్యసాహసాలకు యివి మచ్చుతునకలు. వైమానిక దళాన్ని పటిష్టం చేయడానికి, అవసరమైన వారిని సమకూర్చడానికి ఒక ప్రక్కను శిక్షణ కొనసాగుతూనే వుంటుంది. వైమానిక శిక్షణ కళాశాలలు పాఠశాలలు సిబ్బందికి నిరంతర శిక్షణ యిస్తూనే వుంటాయి. ఆడే మన వైమానిక దళం జైపతాకను ఎగురవేస్తూ పోరు సాగించటానికి సదా సిద్ధంగా వుంచుతున్నది.

♦ ♦ ♦

Cars & Trucks
TO
Buy or Sell
NO NEED
GOING ROUND
.... and ROUND ....
.... and ROUND
CONTACT:
N. Vasudeva Rao
PHONE No. 1144.
MUSEUM ROAD,
VIJAYAWADA

మన సైనికదళం ఉన్నత వ్యవస్థ

లెఫ్టినెంటు జనరల్ థోరట్ రేడియో ప్రసంగం,

లెఫ్టినెంటుజనరలు యస్. పి పి థోరట్ "మన సైన్యం" అన్న విషయంపై ఆకాశవాణి బొంబాయి కేంద్రం నుంచి కొన్ని వరుస ప్రసంగాలు చేయనున్నారు 1968 జూన్ 22 వ తేదీన 'మన సైనిక దళం ఉన్నత వ్యవస్థ' అన్న అంశంపై చేసిన తొలి ప్రసంగం పూర్తి పాఠం యీ దిగువ పొందుపరచ బడింది.

"సైన్యం, సైనిక వ్యవస్థను గురించి వరుస ప్రసంగాలు యివ్వాలని నన్ను కోరారు. వాటిని గురించి మీరు తెలియ చెప్పడమే ఈ ప్రసంగాల లక్ష్యం ఆ విషయాన్ని మూడు ప్రసంగాల ద్వారా తెలియచేస్తాను. ఈనాటి తొలి ప్రసంగంలో మన "సైనిక దళం ఉన్నత వ్యవస్థ" అన్న అంశాన్ని గురించి తెలియచేస్తాను రెండవ ప్రసంగంలో సైన్యం సైనిక వ్యవస్థలను గురించిన అనేక వివరాలు రిక్రూట్మెంటు, సైనిక పరికరాలు, శిక్షణ వ్యవహారాలను గురించి చెపుతాను ఆఖరుదైన మూడవ ప్రసంగంలో "యుద్ధంలో సైన్యం పాత్ర" ను గురించి చెపుతాను.

భారత రాష్ట్రపతి మన సాయుధ బలాల సర్వసైన్యాధ్యక్షులు అయితే ఆచరణలో మాత్రం దేశ సుస్థిరతకూ, దేశ భద్రతకూ రక్షణ దళాల వ్యవస్థీకరణ నిర్వహణ వినియోగాలకు సంబంధించిన విధానాలు రక్షణ మంత్రిత్వ శాఖ నిర్ణయిస్తుంది. రక్షణ వ్యవహారాలకు సంబంధించిన రక్షణ మంత్రిత్వ శాఖ విధానాలను రూపొందించి ప్రభుత్వామోదాన్ని తీసుకుని అమలు నిమిత్తం వాటిని సైనిక, నౌకా, వైమానిక దళ ప్రధాన కార్యాలయాలకు పంపుతుంది. రక్షణ వ్యయానికి సంబంధించిన ధనం మంజూరు చేయించుకోడం ఆ ధనాన్ని త్రివిధ బలాలకు కేటాయింపు బాధ్యత కూడ రక్షణ మంత్రిత్వశాఖదే.

బ్రిటిషు పాలనలో ఈ త్రివిధ బలాలు ఒకే సర్వసేనాని క్రింద వుండేవి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మూడు బలాలు స్వతంత్రంగా పనిచేస్తున్నాయి. త్రివిధబలాల కార్యకలాపాలను సమన్వయ పరిచే బాధ్యత కూడ రక్షణ మంత్రిత్వ శాఖకే సంక్రమించింది. ఇందునిమిత్తం వివిధ స్థాయిలలో వివిధసంఘాలు నెలకొల్ప బడ్డాయి.

రక్షణ వ్యవహారాల సంఘం.

ఆ సంఘాలలో ముఖ్యమైనది మంత్రి మండలికి చెందిన రక్షణ వ్యవహారాల సంఘం. ఈ సంఘం సమావేశాలకు ప్రధాన మంత్రి అధ్యక్షత వహిస్తారు. రక్షణకు సంబంధించిన అన్ని విధానాలను ఈ సంఘం నిర్ణయిస్తుంది.

రెండవ సంఘం రక్షణ మంత్రి సంఘం. ఆ సంఘం సమావేశాలకు రక్షణ మంత్రి అధ్యక్షత వహిస్తారు. ఈ సంఘం చేసే నిర్ణయాలు సాధార

ణంగా ఖరారువే. అయితే రక్షణ విధానానికి సంబంధించిన అతి ముఖ్య విషయాలు రక్షణ వ్యవహారాల సంఘానికి పంపబడతాయి. రక్షణ వ్యవహారాల సంఘంక్రింద మూడు ఉపసంఘాలున్నాయి. అని యివి. రక్షణ మంత్రిత్వశాఖ ఉత్పత్తి వ్యవహారాల ఉప సంఘం, పరిశోధన అభివృద్ధి విషయాల ఉప సంఘం, సైనిక నౌకా వైమానిక దళ ప్రధానుల సంఘం.

త్రివిధ బలాలకు వుమ్మడిగా అనేకశాఖలూ సంస్థలూ వున్నాయి. అందువల్ల అవన్నీ నేరుగా రక్షణ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణ క్రిందే వున్నాయి. అందులో ముఖ్యమైనవి ఉత్పత్తి, అజ్మాయిషీల సంస్థ, ఆర్డెనెన్సు ఫ్యాక్టరీలలో సహా పరిశోధనలు, అభివృద్ధి వ్యవహారాల సంస్థ, వైద్య శాఖ డైరెక్టరు జనరలు కార్యాలయం పునరావాస వ్యవహారాల యన్. సి. సి. డైరెక్టరు కార్యాలయం, సయినిక శాఖ భూములు, కంటోన్మెంట్లు, డైరెక్టరు కార్యాలయం, రక్షణ సిబ్బందీ కళాశాల జాతీయ రక్షణ పరిషత్తు తదితరములు.

ఇంతవరకూ రక్షణ మంత్రిత్వ శాఖను గురించి ముచ్చటించాను. ఇక సైనిక వ్యవస్థను గురించి చెపుతాను.

_నిక శాఖ నిర్వాహణాధిపతి సైనిక ప్రధాని తన విధిబాధ్యతల నిర్వాహణలో తోడ్పడడానికి ఆయనకు సైనిక శాఖ ప్రధాన కార్యాలయం వున్నది.

సైనిక ప్రధాన కార్యాలయం

సైనిక ప్రధాన కార్యాలయంలో ఆరు విభాగాలున్నాయి. అవి ఏవంటే 1. సిబ్బంది విభాగం, 2. అడ్జటెంట్ జనరల్ విభాగం; 3. క్వార్టర్ మాస్టర్ జనరల్ విభాగం; 4. ఆయుధ కర్మాగార మాస్టర్ జనరల్ విభాగం; 5. ఛీఫ్ ఇంజినీర్ విభాగం; 6. సయినిక కార్యదర్శి విభాగం.

సిబ్బంది శాఖ ప్రధాని సిబ్బంది విభాగానికి అధిపతి. సయినిక చర్యలు, సమాచార సేకరణ, శిక్షణసిబ్బందివిధులు, ఆయుధాలూ, సాధన సామగ్రిలూ, ప్రాంతీయ సైన్యం యివి యీ విభాగం చూసే విషయాలు, సమన్వయ కృషి కూడా యీ విభాగం బాధ్యతే.

అడ్జటెంట్ జనరల్ ఆధ్వర్యంక్రింద అడ్జటెంట్ జనరల్ విభాగం పనిచేస్తుంది. ఈ విభాగం చూసే విషయాలివి, అంగబలం, సిబ్బంది జీతాలూ, పింఛనులూ, క్రమశిక్షణ ఉద్యోగ నిబంధనలూ, ఉత్సవాలు. వైద్యశాఖ, న్యాయ విషయాల శాఖల కార్యకలాపాలను కూడా యిలా విభాగం సమన్వయ పరుస్తుంది.

క్వార్టర్ మాస్టర్ జనగల్ ఆధ్వర్యంక్రింద పనిచేసే క్వార్టర్ మాస్టర్ జనరల్ విభాగం మూడవది. ఈ విభాగం బాధ్యతలివి. రోడ్ల ద్వారానూ, సముద్ర మార్గాన సిబ్బంది, సరుకుల రవాణా, ఆహారపదార్థాలసప్లై, మందుగుండు సామాను సప్లై, పెట్రోలు, వసతి కల్పన అగ్ని మాపక సౌకర్యాలూ, తపాలాసౌకర్యాలూ, కెంటోన్మెంటులూ కూడా యీ విభాగం ఆధ్వర్యంక్రిందే వుంటాయి.

ఆయుధకర్మాగారాల మాస్టర్ జనరల్ విభాగం నాలుగో విభాగం సైన్యానికి కావలసిన ఆయుధ సామగ్రిలూ, యుద్ధపరికరాలూ అవసరమైన మొత్తంలో ఉత్పత్తి అయ్యేట్లు చూసి సరియైన ప్రదేశంలో సకాలంలో అందేటట్లు చూసే బాధ్యత యీ విభాగానిది.

అయిదవది ఛీఫ్ ఇంజనీర్ విభాగం. ఛీఫ్ ఇంజనీర్ ఆధిపత్యం క్రింద యీ విభాగం పని చేస్తుంది. ఆయన ప్రధాన సిబ్బంది అధికారి కాదు. అందువల్ల ఆయన హోదా పై నలుగురు విభాగాధిపతుల హోదాకన్న తక్కువ. త్రివిధ సాయుధ దళాల సిబ్బంది ప్రధానులకూ ఆయన ఇంజనీరింగు నిర్మాణాలను గురించి సాంకేతిక సలహాలిస్తారు. అన్ని ఇంజనీరింగు శాఖల సిబ్బందికి సాంకేతిక శిక్షణ సౌకర్యాలు కల్పించే బాధ్యత ఆయనదే.

సైనిక కార్యదర్శి విభాగం ఆరవది. ఈయన కూడా ఛీఫ్ ఇంజనీర్ వలెనే ప్రధాన సిబ్బంది అధికారి కాదు. కమిషన్ హోదాలూ, కమిషన్ హోదాల మంజూరు ఆఫీసర్ల నియామకాలూ, బదిలీలూ, ప్రమోషనులూ, రిటైర్‌మెంట్- యీ మొదలైన విషయాలు యీ విభాగం ఆధ్వర్యం క్రిందకు వస్తాయి.

సైనిక మండలాలు.

ఇక సైనిక మండలాలను గురించి ప్రస్తావిస్తాను.

ఇండియాను నాల్గు సైనిక మండలాలుగా అంటే దక్షిణ, మధ్య, తూర్పు పశ్చిమ సైనిక మండలాలుగా విభజించారు. లెఫ్టినెంట్ జనరల్ హోదాగల ప్రధాన దళవాయి ఆధిపత్యం క్రింద ఆ మండలాలుంటాయి. సైనిక మండలం పాలక వ్యవహారాలు, సైనిక శిక్షణ సైనిక దళాల పనిపాటవం - యీ మొదలైన బాధ్యతలను ఆయన నిర్వహిస్తారు. 1957 నుంచి 1961 వరకూ తూర్పు మండలం ప్రధాన దళవాయిగా పనిచేసే భాగ్యం నాకు కలిగింది.

ప్రధాన దళవాయి ఆధ్వర్యం క్రింద సైనిక దళం వుంటుంది. అందులో ఒకటిగాని అంతకంటే హెచ్చుగాగాని ఉపదళా లుంటాయి. వీటికితోడు సాయుధ శకటాల దళం, గారి గుమ్మటాల బ్రిగేడు మొదలైన యూనిట్లు కూడా వుంటాయి.

ఒక్కొక్క దళంలో మూడు డివిజ న్లుంటాయి. డివిజన్‌కు అధిపతి మేజర్ జనరల్. సాధారణంగా ప్రతి డివిజన్‌లోనూ మూడు బ్రిగేడు లుంటాయి. ప్రతి బ్రిగేడ్‌లోనూ మూడు బెటాలియ న్లుంటాయి. బెటాలియన్ చాలా ముఖ్యమైన పదాతిదళ శాఖ. దానికి అధిపతి లెఫ్టినెంట్ కర్నల్. ఒక్కొక్క బెటాలియన్‌లో దాదాపు 700 మంది సైనికులుంటారు. భారత సైన్యంలో ఎన్నిదళాలూ, డివిజన్లూ, యూనిట్లూ వున్నాయో దేశ భద్రత దృష్ట్యా వెల్లడించడం మంచిది కాదని మీరు గ్రహిస్తారనుకుంటాను.

ఇంతవరకూ పదాతి దళాన్ని గురించే ప్రస్తావించాం. ఎందుకంటే శత్రుసేనలలో ముఖాముఖి పోరాడి వారిని చంపేదీ, లొంగదీసేదీ లేదా తిరోగమింపచేసేదీ పదాతిదళ సభ్యులే. కాని, ఇటీవలి సంవత్సరాలలో యుద్ధ విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందింది. ఎన్నో విప్లవాత్మక సైనిక మార్పులు వచ్చాయి. అందువల్ల నేటి యుద్ధ తంత్రం అతి క్లిష్టమయింది.

పదాతి దళాలకు మద్దతు.

బహుదూరంనుంచి కాల్పులు సాగించడానికి ఉపయుక్తమయ్యే రకరకాల ఆయుధాల్లు కనిపెట్టబడినాయి. వీటి మూలంగా పదాతి దళం శత్రువులను చేరుకోటం అత్యంత కష్ట

సాధ్యమవుతోంది. అందువల్ల పదాతి దళం లక్ష్యంవైపు పురోగమిస్తున్నప్పుడు వారు లక్ష్యాన్ని చేరకొని శత్రువులతో ముఖాముఖిగా పోరాడడానికి అవకాశం కల్పించడానికి వారికి మద్దతు అవసరం. శత్రువుల కాల్పులను ప్రతిఘటించడానికిగాను శతఘ్నులు, టాంకులు మొదలైన బ్రహ్మాండమైన భారీ ఆయుధాలతో జరిపే కాల్పులు పదాతి దళానికి సహాయభూతం అవుతాయి. ఆధునిక సంగ్రామంలో అన్ని దళలలో పదాతి దళానికి ఇంజనీర్ల సహాయం, సిగ్నల్ కమ్యూనికేషన్లు, ఆహారం, దుస్తులు అందచేయుడం, రవాణా సౌకర్యాలు కల్పించడం, ఆయుధాలు, మందుగుండు సామాను అయిపోయినప్పుడల్లా అందిస్తూ ఉండడం ఇత్యాది పనులు నిర్వహించడానికి పలురకాల నిర్వాహణకు సంబంధించిన సహాయం అవసరం. ♦♦♦

వైమానిక విన్యాసాలెందుకు?

భారత వైమానికదళాన్ని పటిష్టం చేయాలని, రాడార్లూ తదితర కమ్యూనికేషన్ల సామాగ్రిని వినియోగించడంలో వైమానిక దళ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ యివ్వాలనీ భారత ప్రభుత్వం నిర్ణయించడంతో పెకింగుకు కలవరం ఎక్కువైంది. సరిహద్దుల రక్షణకు భారతదేశం పటిష్టమైన వైమానిక బలాన్ని ఏర్పరుచుకుంది. తన షరతులపై సరిహద్దు వివాద పరిష్కారానికి ఒప్పుకునేటట్లు భారతదేశాన్ని లొంగదీయాలన్న తన ఆశ నిరాశ అవుతుందని చైనా యిప్పుడు ఆందోళన చెందుతోంది. హెచ్చు ప్రతిఘటన లేకుండా తన లక్ష్యాన్ని సాధించుకునేందుకు వీలుగా భారతదేశం తనను తాను రక్షించుకొనేందుకు వీలులేని పరిస్థితిలో వుండాలని చైనా కోరిక. భారతదేశానికి సహాయం చేస్తున్న విదేశాలను చైనా దుయ్యబట్టుతోందంటే, అది నిజానికి కాకతాళీయమే. అదే ప్రధాన అంశమని చిత్రించడానికి చైనా శతవిధాల తాపత్రయపడుతోంది.

ఇటీవల సంవత్సరాలలో చైనా తన వైమానిక బలాన్ని ఎంతగానో పెంపొందించింది. తన సయినిక లక్ష్యాన్ని సాధించుకునేందుకు భారతదేశంపై విమానదాడి జరపడానికికూడా చైనా వెనుకాడదనడానికి సూచనలు కూడా కనిపిస్తున్నాయి. ఈ మధ్యనే చైనా విమానాలు భారత ఆకాశప్రాంతాన్ని అతిక్రమించి ఉత్తరప్రదేశ్‌లో ఎగిరాయని వార్తలువచ్చాయి. ఇక భారత వైమానికదళం స్థితినిచూస్తే అది ఆధునికప్రమాణాల దృష్ట్యా, శక్తివంతమైనదనీ చెప్పడానికి వీల్లేదు. శాంతియుత సహజీవన విధానానికి అనుగుణ్యంగా భారతదేశం తన వైమానిక దళాన్ని పటిష్టంచేసి, ఆధునికం చేసుకోవడం అవసరమని తలచలేదు. కాని చైనా దురుద్దేశాలు, యితర భూభాగాలనుకబళించాలన్న తపన, వాటికనుగుణ్యంగా వున్న చైనా చర్యలదృష్ట్యా, ఇండియావంటి శాంతిప్రియ దేశంకూడా స్వీయరక్షణార్థం తనసాయుధ దళాలను బలసంపన్నం చేసుకోవలసి వచ్చింది.

ఇప్పుడు యీ అవసరం ఏర్పడింది కాబట్టి సాయుధ దళాలను వీలైనంత తక్కువ వ్యవధిలో

పటిష్టం చేసుకునేందుకు మార్గాలు ఆలోచించడం సహజమే. ఈ కృషి రెండు భాగాలు. ఒకటి రాడారు. యితర కమ్యూనికేషను సాధనాలూ హెచ్చు వేగంతో ఎగిరే యుద్ధ విమానాలూ వంటి ఆధునిక సాధన సామగ్రిలను భారత వైమానిక దళానికి సమకూర్చడం. రెండవది యింత ముఖ్యమైనది ఏమంటే, దేశరక్షణకు గాను వాటిని సమర్థంగా వినియోగించుకోవడంలో వైమానికదళసిబ్బందికి తగు శిక్షణగరపడం రాడార్ వంటి అత్యంతాధునిక సాధనాలు కోరినంతమాత్రాన లభించేవి కావు. వీటిని సరఫరా చేయడానికి యిష్టపడే మిత్రదేశాలు సైతం వాటికి ఆర్డరిచ్చిన తరువాత అనేక నెలలకు కాని, వాటిని ఉత్పత్తిచేసి సప్లైచేయలేవు. అయితే అవి అందినంత మాత్రాన పని తీరలేదు వాటిని ఉపయోగించడంలో వైమానిక సిబ్బందికి తగువిధంగా తర్ఫీదు యివ్వవలసివుంది. మన సాధనాలువచ్చేవరకూ మన వైమానిక సిబ్బందికి తర్ఫీదు యివ్వకుండా వుండడం ఆత్మహత్యా సదృశమే అవుతుంది.

వైమానిక దళ సిబ్బందికి శిక్షణ.

కాలహరణం జరగకుండా చూడడానికే భారతదేశం తన వైమానిక దళ సిబ్బందికి ఆయా ఆధునిక సాధనాల వినియోగంలో తగు శిక్షణ యివ్వవలసిందని అమెరికా, బ్రిటనువంటి మిత్రదేశాలను కోరింది. ఇది సైద్ధాంతిక శిక్షణ కాదు. కాబట్టి ఆ సాధనాలతోనే వారికి అనుభవ శిక్షణ గరపవలసివుంది. అందువల్ల వాటిని సప్లై చేయడానికి అంగీకరిచిన దేశాలనుంచి యీ సాధనాలను తెప్పించుకోవడంలో విధాన వైరుధ్యమేమీ లేదు.

అయితే, శిక్షణ ఎక్కడ గరపాలి? మన దేశంలోని రాడార్లు అమర్చబడే ప్రదేశాలలోనే శిక్షణ యివ్వాలి. ఇదే యిప్పుడు ప్రతిపాదించబడిన ఉమ్మడి వైమానిక శిక్షణ విన్యాసాల పూర్వచరిత్ర. భారత ప్రభుత్వం గత నెలలో వీటిని గురించిన ప్రకటన చేసింది.

చైనీయులు నీతినియమాలు లేనివారనీ, వైమానికదాడిజరపరని అనుకోవడానికివీలులేదని గత కొద్ది సంవత్సరాల అనుభవం స్పష్టంగా నిరూపిస్తోంది. అందుకే భారత ప్రభుత్వం అన్ని మిత్రదేశాల సహాయాన్ని అర్థించింది. మన నగరాలకూ, పారిశ్రామిక సంస్థలకూ, రక్షణ స్థావరాలకూ తగురక్షణ కల్పించేందుకు వీలుగా భారత వైమానిక దళాన్ని పటిష్టం చేయడంలో సహకరించవలసిందని కామన్‌వెల్తు దేశాలనూ, అమెరికానూ, సోవియెట్ రష్యానూ భారత దేశం కోరింది. అమెరికా, బ్రిటనులు రాడారులనూ, తదితర కమ్యూనికేషన్ల సామగ్రినీ అందజేయడానికి అంగీకరించాయి. వాటిని వినియోగించడంలో భారత వైమానికదళ సిబ్బందికి శిక్షణ గరపడానికి అమెరికా ప్రభుత్వం అంగీకరించింది.

సమష్టి వైమానిక విన్యాసాలు.

కాలహరణ లేకుండా రక్షణసన్నాహాలు జరగవలసిన అవసరం దృష్ట్యా భారత ప్రభుత్వం సహర్షంగా మిత్రదేశాల సహాయాన్ని స్వీకరిస్తోంది. ఈ సమిష్టి వైమానికవిన్యాసాలు కొద్ది కాలంపాటు మాత్రమే జరుగుతాయనీ, భారత వైమానిక దళానికి శిక్షణ గరపటానికి అనుభవాన్ని సమకూర్చటానికి మాత్రమే అవి ఉద్దేశింపబడ్డాయని భారతప్రభుత్వం ప్రకటించింది.

తిమ్మిని బ్రహ్మి చేయడం, బ్రహ్మిని తిమ్మి చేయడం; చైనా ప్రచారకాండలో ప్రధాన సూత్రం. ఈ సమిష్టి వైమానిక విన్యాసాలను "భారతప్రభుత్వం అమెరికాతో కుదుర్చుకున్న రక్షణఒప్పందం" గా పెకింగ్ పీపుల్స్‌డయిలీపత్రిక వర్ణించింది. భారతదేశం తన అలీన విధాన పథాన్ని తప్పిందని మొసలి కన్నీరు కారుస్తూ భారత అమెరికా దేశాలపొత్తు ఇండియాకు సరిహద్దున వున్న దేశాలకూ, ఆగ్నేయాసియా దేశాలకు ముప్పు తెస్తుందనీ, ఆసియా దేశాలన్నింటికీ చైనాయే శరణ్యమనీ ఆ పత్రిక ఘనతను ఆపాదించుకుంది. చైనా ప్రచార సూత్రాలకు అనుగుణ్యంగానే వుంది యిది.

ఆసియా దేశాలకు రక్షకంగా చైనా ఘనతను ఆపాదించుకుంటూ విదేశాలతో పొత్తుల ద్వారా భారతదేశం స్వీయసైనిక పటిమను పెంపొందించుకోవడంలో ఉద్దేశ్యం విదేశాలపై పడి విదేశ భూభాగాలను కాజేయడమేనని చైనా దుష్ప్రచారం సాగిస్తోంది. ఇట్టి ప్రచారాన్ని ఆసియా దేశాల ప్రజలు నమ్ముతారని బహుశా పెకింగు డెయిలీ పత్రిక ఆశిస్తోంది కాబోలు. సమిష్టి వైమానిక విన్యాసాల ఉద్దేశ్యం చైనా దురాక్రమణను ప్రతిఘటించడమేనని ఆగ్నేయాసియా దేశాలకూ, నిఖిల ప్రపంచానికీ కూడా తెలుసు. అందువలన ఆగ్నేయాసియా దేశాల ప్రజలు చైనా దుష్ప్రచారాన్ని నమ్ముతారనుకోవటం కలలోని మాట.

ఈ సమిష్టి వైమానిక విన్యాసాలను వైమానిక రక్షణఒప్పందంగా చిత్రించాలని చైనాపత్రికలు పెకింగు రేడియో శతవిధాల ప్రయత్నిస్తున్నాయి. చైనాప్రచార నిర్వాహకులు శిక్షణ విన్యాసాలకూ, రక్షణ ఒప్పందానికీగల వ్యత్యాసము తెలియనంతటి మూర్ఖులు కారు. కాని స్వీయ ప్రయోజనాలకుగాను తిమ్మిని బ్రహ్మి చేయడం, బ్రహ్మిని తిమ్మి చేయడం, వారి విధి.

తన సామ్రాజ్య విస్తరణ కాంక్షను కప్పిపుచ్చుకోవడానికే చైనాఆగ్నేయాసియాకు భారతదేశం వలన ప్రమాదం యేర్పడుతోందని అదే పనిగా ప్రచారం సాగిస్తోంది. ఆగ్నేయాసియా దేశాల ప్రజలు కొరియా, టిబెట్, ఇండోచైనా, లావోస్ లలో చైనా సైనిక దుండగాలను అప్పుడే మరచిపోయేటంతటి మందమతులు కారు. అస్వతంత్రంగా వున్న దేశాలు స్వాతంత్ర్యము సంపాదించేందుకు భారతదేశం ఇచ్చిన చేయూత కొరియా, యిండోచైనా, కాంగోల లోను, యితరత్రానూ భారతదేశం నిర్వహించిన శాంతి కృషి కూడా వారి స్మృతి పథంలో మెదులుతూనే ఉంటాయి.

ఇటీవల పాకిస్తాను కాశ్మీరు ప్రాంతంలో సుమారు రెండువేల చదరపుమైళ్ళ ప్రాంతాన్ని చైనాకు ధారాదత్తం చేసింది. పాకిస్తాను నాయకులు యీ విషయాన్ని విస్మరించినట్లు తోస్తోంది.

నేపాలుతో చైనా సంబంధాలుకూడా అంతంతమాత్రంగానే వున్నాయి.

పొరుగుదేశాలపట్ల చైనా యిట్టి "ప్రేమాభిమానాలు" ఒలకబోస్తూ, ఆసియా దేశాలకు భారతదేశంవల్ల ప్రమాదం ఏర్పడిందని సిగ్గులేకుండా ప్రచారం చేస్తోంది! ఆసియాకంతకూ ఆధిపత్యంవహించాలని చైనా తాపత్రయం. అందుకు భారతదేశం అడ్డంకిగా వుండని చైనా భావం. సైనికంగా తానే ఇండియాకంటె గొప్ప

సాయుధ దళాల వార్తలు-నౌకా శిక్షణ స్థావరాలు.

గోవాలోని మార్మగోవాలోనూ, అండమాన్ దీవులలోని పోర్టుబ్లెర్‌లోనూ మరో రెండు నౌకా శిక్షణ స్థావరాలు ఏర్పాటు చేశారు. నౌకాదళ సంప్రదాయాన్నిబట్టి ఆ శిక్షణ స్థావరాలకు 'నౌకల' పేర్లతో పిలవడం కద్దు. అదే విధంగా మార్మగోవాలోని శిక్షణ స్థావరాన్ని ఐ. యన్. యస్ "గోమందిర్"అని పిలుస్తారు. గోమందిర్ గోవాకు ప్రాచీన భారతీయ నామధేయం. పోర్టుబ్లెయిర్ లోని స్థావరానికి ఐ.యన్.యస్ 'జారవా' అని నామకరణం చేస్తారు. అండమాన్ దీవులలోని ఒక ప్రాచీన తెగకు ఆపేరు వుండేది.

నౌకకు నామకరణం చేసేముందు, చారిత్రిక, నైసర్గిక, వ్యవహారణ అంశాలను ముందుగా పరిశీలిస్తారు. నౌకాదళ ప్రధాన కార్యాలయం లోని దేశీయ నామకరణ సంఘం [illegible]యింది. భారతదేశ [illegible] పేర్లు అని చైనా [illegible]పించగోరుతోంది. అందుకే చైనా దురాక్రమణను ప్రతిఘటించే నిమిత్తం భారతదేశం తన రక్షణ బలాలను పటిష్టం చేసుకునేందుకు సాగిస్తున్న ప్రయత్నాలు చైనాకు గంగవెర్రివెత్తిస్తున్నాయి. భారతదేశాన్ని సులభంగా కబళించడానికి వీలుగా భారతదేశం నిస్సైనికమైతే బాగుండునని కూడా చైనా సిద్ధాంతమిది. దురాక్రమణదారు ప్రాణాలు తీయవచ్చు. కాని దురాక్రమణకు గురిఅయిన వారు ఆత్మరక్షణ చేసుకోరాదు. ఇది యీ చీనా మితకు అనుగుణంగానే వుంది. "[illegible]ధికారి" ఇళ్ళు తగులబెట్టవచ్చు. కాని సామాన్య ప్రజలు దీపాలు కూడా వెలిగించుకోరాదు.

కొల్లలుగా వున్నాయి. అంతేగాక ప్రసిద్ధికెక్కిన నదుల పేర్లు, నగరాల పేర్లు, పర్వత శిఖరాల పేర్లు కూడా పెట్టడం పరిపాటి.

సాధారణంగా విమాన వాహక నౌకలకు పర్వత శిఖరాల పేర్లు, క్రూయిజర్ నౌకలకు ఢిల్లీ, మైసూరులవంటి ప్రసిద్ధ నగరాల పేర్లు ఫ్రిగేట్లకు గంగ, బ్రహ్మపుత్ర, గోదావరి అని నదుల పేర్లు. మందుపాతరలను తొలగించే నౌకలకు రాష్ట్ర రాజధానుల పేర్లు పెడుతూవుంటారు. ఇంకా అంతకంటె చిన్న వాటికి చిన్నపట్టణాల పేర్లుంటాయి.

నౌకా శిక్షణ స్థావరాలు చరిత్ర ప్రసిద్ధి చెందిన మహనీయుల పేర్లు ఐ. యన్. యస్. ఆంగ్రె, ఐ. యన్. యస్. కుంజలి అని నామకరణం చేశారు కూడ. కొచ్చిన్‌లోని నౌకా శిక్షణ స్థావరానికి ఐ. యన్. యస్. వెందురుత్తి అనే నామకరణం చేశారు. చారిత్రిక ప్రాముఖ్యంగల స్థలం పేరు దానికి పెట్టబడింది.

సైనికుని సంఘసేవ.

ధైర్య సాహసాలకూ, శ్రమ శిక్షణకూ, విద్యుక్త ధర్మ నిర్వహణకు భారత సైనికులు ప్రపంచ గౌరవ విశ్వాసాలను పొందారు. అట్టి ధైర్యశాలి అయిన ఒక అజ్ఞాత సైనికుడు సైన్యంనుంచి రిటైరు అయినతర్వాత మరొక రంగంలో పోరాటం సాగిస్తున్నాడు.

లూధియానా జిల్లాలోని రాయపూర్ మటీ అనే గ్రామంలో గత 16 ఏళ్ళుగా ఆయన దారిద్ర్యం, అజ్ఞానం క్షుద్బాధలపై యుద్ధం చేస్తున్నాడు. ఆయనపేరు సుబేదార్ నగీందర్ సింగ్. భారత సైన్యంలో ఆయన [illegible] ఏళ్ళపాటు ప్రశంసనీయమైన సేవచేసి రిటైరు అయ్యాడు.

1934 జూన్‌లో 27 ఏళ్ళ ప్రాయం వాడైన నగీందర్ సింగ్ స్వగ్రామానికి కలవుమీద వస్తున్నాడు లూధియానాకు 30 మైళ్ళ దూరంలోవున్న స్వగ్రామానికి ఎండ మండిపోతుండగా చేలలోంచి కాలినడకను వెడుతున్నాడు. బడలికవల్ల కాళ్ళు ముందుకు కదలలేదు. దప్పికతో పీక ఎండిపోయింది. సేద తీర్చుకుందామంటే చుట్టుప్రక్కల ఎక్కడా నీడకూడ లేదు. దప్పిక తీర్చుకుందామంటే కనుచూపుమేరలో బావి కూడ లేదు. అల్లాగే ప్రయాణం సాగించవలసి వచ్చింది. ఆ త్రోవన వెళ్ళే ప్రయాణీకులకు ఈ దుర్గతి తప్పదు గదా అని ఎంతో విచారించి, ఏదో కొన్ని సదుపాయాలైనా వుండాలన్న నిర్ణయానికొచ్చాడు. వెంటనే స్వచ్ఛంద శ్రమదానంతో అక్కడ ఒక పూరిగుడిసెను, ఒక మంచి నీటి బావిని నిర్మించాడు. అక్కడ చలివేంద్రం పెట్టించి ప్రయాణీకులకు మంచినీళ్ళు యివ్వటానికి ఒక మనిషిని కూడ అక్కడ పెట్టించాడు. ఇంతలోకే కలవులయిపోయినందున డ్యూటీకి తిరిగి వెళ్ళాడు.

20 ఏళ్ళ తర్వాత వెళ్ళిచూస్తే ఆ బావికి సమీపంలో 3 పెద్ద యిళ్ళు వున్నాయి. అన్నీ శ్రమదానంతో నిర్మించబడినవే. శ్రమదాన దేవాలయాలవంటి ఆ వాడకు నగీందర్ సింగ్ "గురునానక్" వాడ అని పేరు పెట్టాడు. అక్కడ ఒక వైద్య కేంద్రం, పశువుల ఆస్పత్రి బాలికల మాధ్యమిక పాఠశాల రైఫుర్ క్లబ్బు సహకార గిడ్డంగి, గ్రంథాలయం, విశ్రాంతి భవనం, ఒక గురుద్వారా యిప్పుడువున్నాయి. చుట్టుప్రక్కల 10 మైళ్ళ పరిధిలో వున్న 30 గ్రామాలకు అవి ఉపయోగ పడుతున్నాయి.

సైనికుల కుటుంబ సంక్షేమం.

యుద్ధరంగంలో పోరాడే సైనికుడి స్వగ్రామంలో వున్న తన కుటుంబ సంక్షేమ బాధ్యతను ఎవరైనా స్వీకరిస్తే తాను ఎట్టి బెంగలేకుండా యుద్ధం చేస్తాడు. పాలకోద్యోగులు, సైనికులు పోరాడే చోటగల గడ్డు పరిస్థితులనూ, సాయుధ దళాలవ్యవస్థ రక్షణను అవగాహన చేసుకుంటే ఈ సమస్యను తేలికగా పరిష్కరించవచ్చు.

ఆ కారణంగానే ఇండియన్ అడ్మినిస్ట్రేటివు సర్వీసు, ఇండియన్ ఫారెన్ సర్వీసు ప్రొబేషనర్ల శిక్షణలో భాగంగా రెండు వారాలపాటు సైనిక దళాలలో గడప వలసివుంది. వ్యాయామ శిక్షణతోబాటు రైఫిలు, తుపాకీ, స్టెన్ తుపాకి, తేలిక రకం మరతుపాకి — వీటిని ఉపయోగించడంలో వారికి శిక్షణ నిస్తారు. అగ్రస్థావరాలను కూడా వారు సందర్శిస్తారు. స్త్రీలతో సహా దాదాపు 90 మంది ప్రొబేషనర్లకు ఆఫీసర్ల బృందం యిటీవల జమ్ము కాశ్మీరు వెళ్ళి అక్కడి సైనిక దళాలతో కలసి పనిచేశాయి.

ఎత్తైన ప్రాంతాలలో మనుగడ.

ఎత్తైన ప్రాంతాలలోనూ, అతి శీతల ప్రాంతాలలోనూ వుండి విధులు నిర్వహించడానికి మన సైనికులు అలవాటుపడే సమస్యను గురించి పరిశోధనలు సాగిస్తున్న అంతర్ సాయుధ దళ వైద్యబృందం యిప్పుడు తమ పరిశోధనా కేంద్రాన్ని సముద్ర మట్టానికి దాదాపు 13-15 వేల అడుగుల ఎత్తున ఏర్పాటు చేసుకున్నారు. మన సైనికులు ఉన్నత హిమాలయా పర్వత ప్రాంతాలలో సాహసానికి అలవాటు పడడానికీ, సాధనాలు రూపొందించడానికీ యీపరిశోధనా బృందం కృషిచేస్తోంది.

ఈ పరిశోధనలు కొన్ని వారాలపాటు సాగుతాయి.

***

లేఖలు

కృష్ణాజిల్లా లారీ ఓనర్సు అసోసియేషన్

గౌరవనీయులగు ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక మంత్రిగారికి—

అయ్యా! మా లారీ సర్వీసులు నడుపుటలో గల కొన్ని ఇబ్బందులను తమకు మనవి చేయుచున్నాము. ప్రభుత్వంవారు ఈనాడు పెంచి వసూలు చేసే పన్ను, సర్‌ఛార్జి పన్ను కలిపిన పన్ను లారీ పరిశ్రమనే పూర్తిగా కుంటు పడచేసినది. సరసమైన ధరలకు దొరకని సామాన్లవల్లనూ, అనుకూలమైన సరకుల చేరవేతకు అవకాశం సన్నగిల్లుట వలనను ఒకటి రెండు లారీలు గలవారు పూర్తిగా దెబ్బ తిన్నారు. అట్టి పరిస్థితులలో డీజిల్ ఆయిల్ ఖరీదులో సర్వీసు ఛార్జిలంటూ డీలర్లు లీటరునకు రెండు నయాపైసలు అదనంగా వసూలు చేస్తున్నారు. సేలంజిల్లా లారీ ఓనర్సుఅసోసియేషన్‌వారు కేంద్ర గనులు, ఇంధనపు శాఖా మాత్యులతో యీ విషయం సంప్రదించగా వారు రాష్ట్ర ప్రభుత్వాలకు అట్టి అదనపు వసూలును ఆపివేయించమని తెలియపరచినట్లు గూడ తెలుపబడినది. అదనంగా వసూలు చేసే పన్ను విషయంలో తగిన బందోబస్తు చర్యలు తీసు కొనేందుకు లోకల్ అథారిటీ వారికి అధికారము కలిగింప బడినది. ఆల్ఇండియా మోటారు యూనియన్ కాంగ్రెసువారి విజ్ఞప్తిని పురస్కరించుకొని మద్రాసురాష్ట్ర ప్రభుత్వం మైసూరు ప్రభుత్వంవారుకూడా యీ అదనపు ఛార్జి వసూలును నిరోధిస్తూ ఉత్తర్వులు జారీ చేసి తగిన చర్యలు తీసుకొన్నారు. కాబట్టి మన రాష్ట్రంలో కూడా లీటరు డీజిల్‌ఆయిల్ 74 పైసలకుగాక 72 పైసలకే అమ్మేలాగున ఏర్పాటు చేయగోరుతాము. దీనివలన 3 నెలలకు ప్రతి ఆపరేటరు లారీ ఒక్కంటికి రు 206 పొదుపు చేసినవాడగును. ప్రభుత్వంవారు యీతరుణంలో తగిన విధంగా చట్టబద్ధమైన చర్య ద్వారా యీ అదనపు వసూలును నిరోధించని యెడల ఒకటి రెండు లారీలు నడిపేవారు తప్పక యిబ్బందిపాలగుటయేగాక రోడ్డు రవాణా రంగంలో ఎంతో మంది పరిశ్రమదారులు దెబ్బ తినగలరు. కనుక తమరు దయతో విచారించి రాష్ట్రంలో రవాణా పరిశ్రమ దెబ్బతిని పోకుండా వుండేందుకు వెంటనే యీ అనవసరపు అదనపు ఆయిల్ ధర వసూలును నిరోధిస్తూ చట్టబద్ధంగా డీలర్లకు ఉత్తర్వులు జారీ చేస్తూ యింతవరకు వసూలు చేసిన అనుచిత అదనపు వసూలును తిరిగి వాపస్ చేసేందుకుకూడా ఉత్తర్వులు ఇప్పించ గోరుతున్నాను.

ఇట్లు,

సెక్రటరీ.

మద్రాసు రాష్ట్ర ట్రాన్సుపోర్టు కమిషనరు గారికి.

అయ్యా! ఆంధ్ర మద్రాస్ ప్రభుత్వాల వారు పరస్పరం చేసుకొన్న ఒప్పందాల కనుగుణంగా రాష్ట్రాంతర రవాణా సౌలభ్యానికి వీలుగా కృష్ణా జిల్లా లారీలకు మద్రాసు రాష్ట్రంలో నడిచే సావకాశం కల్పింపబడింది. తర్వాత మద్రాసు ట్రాన్సుపోర్టు అధికారుల సర్‌ఛార్జి బకాయిలంటూ డిమాండునోటీసులుపంపారు. వానిని చెల్లించి ఆంధ్ర ఓనర్లు చాలమంది పర్మిట్లు రెన్యువల్ కూడా పొందారు. అప్పుడు మద్రాసు ప్రభుత్వాధికారులు ఆయా పర్మిట్లపై ప్రయిమరీ పర్మిటిచ్చిన పర్మిట్టు లేడెన్ వెయిటుగూడా అథరైజ్ చేసి యిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు మద్రాస్ రాష్ట్రంనుండి వచ్చేలారీలకు సర్‌ఛార్జి కట్టించనట్లు తెలియవచ్చినది. కాని మేము మద్రాసు ప్రభుత్వంవారి డిమాండు మేరకు సొమ్ము చెల్లించినాము. అయినప్పటికి ఈనాడు మద్రాసులో పోలీసువారు ఆంధ్ర లారీలను ఆపుజేసి పర్మిట్టు లేడెన్ వెయిటు గుర్తింపుకు మద్రాసు టాక్సేషన్ ప్రకారం అదనంగా టాక్సు చెల్లించవలెనని నిర్బంధించి బాధ పెడుతున్నారు. ఆంధ్ర మద్రాసు రాష్ట్రాల మధ్యగల సింగిల్ పాయింట్ పన్నువిధానంలో గాని యిట్టి నిర్బంధపు వసూలుకు తావులేదు. మద్రాసు ట్రాన్సుపోర్టు అధికారు లెప్పుడూ అట్టి అనుచితపు వసూలుకు పన్ను విషయంలో కోరలేదు అట్టిఎడ పోలీసువారు కేసులు బనాయించి బాధలను పెంచి వ్యవధి నీయకుండా డ్రయివర్లపై, ఓనర్లపై కేసులు పెట్టి పెనాల్టీలతో సహా అదనపు పన్ను కట్టాలని అభియోగించి వసూలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనాడు దేశమంతటా రాష్ట్ర రాష్ట్రాల మధ్య సింగిల్ పాయింట్ పన్ను విధానాన్ని అమలు జరపాలని కేంద్రప్రభుత్వంవారు ఆలోచిస్తుంటే ఆంధ్ర మద్రాస్ ప్రభుత్వాలు అట్టి విధానాన్ని పబ్లిక్ లారీలకు వర్తింపు చేస్తుంటే ఈ పోలీసువారి బెడద దేనికో తెలియటంలేదు. ప్రభుత్వంవారు ఈవిషయాన్ని గమనించి తగినచర్యలు తీసుకొని పోలీసు బెడద తప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

—శ క్ర ట రీ.

ప్రభుత్వంలో అవినీతి.

నివారణకు నెహ్రూ సూచన.

ప్రభుత్వం చేయవలసిన పనులు సత్వరంగా జరిగేట్లు చూడటంద్వారా అవినీతిని తగ్గించడానికి ప్రయత్నం చెయ్యాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ భారత్ సాధు సమాజ్ ప్రధాన కార్యదర్శి స్వామి హరినారాయణానంద్‌కు వ్రాసిన ఒక ఉత్తరంలో పేర్కొన్నారు.

స్వామి నారాయణానంద్ అవినీతి నిరోధక గోష్ఠిని ఒకదాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇది బీహార్‌లో జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయనకు ఒక ఉత్తరం వ్రాస్తూ అందులో ప్రధాని శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా అన్నారు. అవినీతి ఊరికే ఖండించి ప్రయోజనంలేదు. దానిని నివారించడానికి ప్రత్యేకమైన చర్యలు అవలంభించాలి. ఆ చర్యలు సఫలం కావాలంటే ప్రభుత్వము, ప్రజలు కూడా వాటిని బలపరచాలి. ఈ సందర్భంలో ప్రభుత్వాలు చేయదగు పనులలో ముఖ్యమైనది ఒకటి వుంది. ప్రభుత్వం చేయవలసిన పనులు జాప్యం లేకుండా జరుగుతూ వుంటే, ఈ అవినీతి అన్నది కొంతవరకు తగ్గుతుంది. **

(6 వ పేజీ తరువాయి)

ప్రయాణీకులను తీసుకుపోవటం, ట్రిప్‌షీటు వ్రాయకపోవటం, దారిలో ఓనర్‌కు తెలియకుండానే, నిషేధవస్తువులు, అధికబరువులూ మోయటంలాంటి కేసులలో పనివారిని మాత్రమే గట్టిగా దండించటం వలన అట్టివి జరుగకుండా చూడవచ్చును గానీ, యజమానులను శిక్షిస్తే తప్పుచేసేవారు తప్పును సాగిస్తూనే యున్నారు. అందుచేత ప్రభుత్వంవారు చట్టాన్ని మార్చియైనా యీ బెడదతప్పిస్తూ పనివారిని శిక్షించుట వలన తప్పుల సంఖ్య తగ్గించటానికి అవకాశం కల్గిస్తారని కోరుతున్నాం.

రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారి ప్రయాణీకుల సర్వీసునకు లారీలపై మనుష్యుల చేరవేతవలన నష్టం కలిగిందంటూ చేయబడిన ఆరోపణలను తగ్గించేందుకు నియమింపబడిన "ఫ్లైయింగ్‌స్క్వాడ్" వారు తమ కర్తవ్య నిర్వహణతోపాటు లారీ యజమానులవద్ద మామూళ్ళ కైంకర్యానికి పూనుకొన్నట్లు తెలియరావడం చాలావిచారకరమైన సంగతే. యిది లారీ యజమానుల కధికమైనబరువే అవుతుంది. దీని నివారణకు ప్రభుత్వంవారు పూనుకోవటం ప్రథమ కర్తవ్యం.

రాష్ట్రమంతటా పోలీసువారి చెక్కింగ్ బెడద తప్పటంలేదు. కారణం వున్నా లేకున్నా పరిశీలనకంటూ రికార్డులను లాగుకొని కేసులు డిస్పోజు చేయకుండా బాధించడం పరిపాటి అయిపోయింది. పోలీసు యిన్‌స్పెక్టరు జనరల్ గారిట్టి చర్య వలదని ఆదేశించినా లారీయజమానుల కీబాధ తప్పటంలేదు. కనుక ట్రాన్స్‌పోర్టు కమీషనర్ గారు పై విషయాలను పరిశీలించి తగినన్యాయం చేకూరుస్తారని ఆశిస్తున్నాము.

♦♦♦

రవాణాశాఖలో అవినీతి నిరోధక సంఘాలు.

ప్రభుత్వవ్యవహారశాఖలలో అవినీతిపూర్తిగా పాతుకునిపోయిందనీ, స్వాతంత్ర్యము వచ్చినతరువాత యిది బహుముఖవ్యాప్తి చెందిందనీ దీని నివారణకు పథకాలు వెతకాలంటూ మనప్రధాని నెహ్రూ ఆవేదన వెల్లడించారు. ప్రజాస్వామ్యం పేరుతో ప్రభుత్వం సాగిస్తూ ప్రజల్ని ప్రభుత్వరంగంలోని ప్రజలు పీడించడం సబబుగా లేదంటూ ప్రధాని చెప్పారు. ప్రభుత్వంప్రజలకై నిర్వహింప వలసిన కార్యాలలో జాప్యంతగ్గించగల్గితే అవినీతి చాలవరకు తగ్గించబడుతుందని ప్రధాని ఆశిస్తున్నారు. అవినీతిని నివారించాలని చెప్తేచాలదు. దానినివారణకు ప్రత్యేకమైనచర్యలు తీసుకోవాలంటూ ప్రధాని స్వామీ నారాయణానంద్ ఏర్పాటు చేసిన అవినీతి నిరోధక గోష్టికి సందేశం పంపిస్తూ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ లో కూడా రవాణాశాఖలో అవినీతి నిరోధక సలహా సంఘము నొకదానినేర్పరిచారు. దీనిలో అనుభవంకలిగిన కొంతమంది సభ్యులనెన్నుకొని అవినీతి వ్యాప్తికి దోహదమయ్యే అర్థికపరిస్థితులను నగ్నంగా విమర్శించి తెలుసుకుని నిరోధక మార్గాలను సూచన ప్రాయంగా ఏర్పరచటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కాని యీమధ్య సలహా సంఘంసూచించిన కొన్ని సలహాలను అమలులో పెట్టడంతో అవినీతి సంగతెట్లావున్నా మోటారు పరిశ్రమదారులకు అదనపు బరువు, అనవసరపు శ్రమ జాప్యములాంటి మరికొన్ని సంకటాలు ఏర్పటడం గమనింపదగిందే! ఇచ్చేవాడిస్తూంటే పుచ్చుకునేవాడికభ్యంతరమేముంటుంది? అనేప్రశ్న యీనాటికీ అధికారస్థాయిలో అనేకులు అనటంజరుగుతూనేవుంది. ఈవ్యవస్థా పరిష్కారానికి ముఖ్యంగా అవినీతి నిరోధక సలహా సంఘంలో ఆపరేటరలసంఘాలనుండి ఒకరిద్దరుసభ్యుల్ని తీసుకోవడం అత్యవసరమేమో! అంతేగాక అధికారులుగూడా తమ పాలనా పద్ధతి కట్టి పెట్టి పరిశ్రమదారులలోని లోపాలలోపాలను తెలుసుకొనక తమ అభివృద్ధికీ, దేశాభివృద్ధికీ, పరిశ్రమాభివృద్ధి మూలకారణంగా ఎంచి ఔదార్యంతో ప్రవర్తిస్తూ అవినీతి నంతరింపచేయడానికి పూనుకొని వుచితమైన మార్గాలు, చట్టబద్ధమైన నడకా పరిశ్రమదారులకు అలవడేటట్లు చేయడం ముఖ్యమైన చర్యకాగలదు.

రాత్రివేళ బయలుదేరి హైదరాబాద్ నుండి ఆంధ్రావనిలో పెక్కు పట్టణాలకు నడపబడే కార్పొరేషన్ బస్సులవలన ప్రజలకు సౌకర్యం కలిగిందా? లేదా కంపెనీ ఆదాయం పెరిగిందా? అనే ప్రశ్న నిరూపించబడలేదు.— ప్రజాభిప్రాయాలు పంపండి.

♦ ♦ ♦



విజయవాడ మునిసిపల్ కమీషనరు తన నివేదికలో విజయవాడ సిటీబస్సుల సంఖ్యను పెంచి ప్రజలకు సౌకర్యాభివృద్ధి చూడాలని కోరారు.

* * *

మచిలీపట్నం రేవు అభివృద్ధి కార్యక్రమం లో వంకరటింకర కాలువను తిన్నగా సర్వేపని కొనసాగింపబడిందని, రష్యన్ కంపెనీవారుపంపే డ్రెడ్జర్ రావటంతోనే పని సాగా సాఫీగ 1964 కల్లా పూర్తి కాగలదనీ రహదార్ల రేవులశాఖా మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ తెలియ జేశారు.

* * *

చతుర్థప్రణాళికా కాలంలో రహదార్ల అభి వృద్ధికి ప్రపంచ బ్యాంకు వద్ద ధనసేకరణకు భారతప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు మంత్రి శ్రీ జగజ్జీవనరాం తెలియజేశారు.

* * *

వారణాశిలో నిర్మింపబడిన డీజిల్ రైలింజన్ల కర్మాగారంలో ఏడాదికి 150 రైలింజనులు బ్రాడ్ గేజిపైన నడిపేందుకు 1967 నాటికి తయారు చేయబడతాయని వానినే మున్ముందు ఏడాదికి 250 దాకా పెంచవచ్చునని అంచనాలు ప్రకటించారు.

* * *

దక్షిణ రైల్వేలో యీ సంవత్సరం డీజిల్ ఎలక్ట్రికల్ ఇంజనుల వాడకం సాగుతుందని అమెరికానుండి వచ్చేవానిలో 20 రైళ్ళు కేటా యించారని సెప్టెంబరు నెలాఖరులో ఈ కార్య క్రమం సాగగలదని జనరల్ మేనేజరు చెప్పారు.

* * *

దొంగ రైల్వే రిజర్వేషనులతోను తమకై నిర్ణయించిన రిజర్వేషన్ మరొకరికిబదలాయించి ప్రయాణాలు సాగించే పరిస్థితుల లోను పెనాల్టీ విధింపుచర్యలు తీసుకునేందుకు చట్టబద్ధమయిన సవరణను ఉన్నతాధికారుల సంఘం సూచిం చింది.

* * *

గుంటూరు విజయవాడల మధ్య రోడ్డు ప్రమాదాల నివారణచర్యగా రోడ్లను వెడల్పు చేస్తూ మార్జినులువేయించాలని ప్రయాణీకులు అభ్యర్థిస్తున్నారు.

* * *

శ్రీ పి. నారాయణరావు అనే ఆంధ్ర యువ కుడు తన 21 వ యేటనే బ్యాటరీతో నడిచే రైలు నమూనాను తయారుచేసి రాజమండ్రి-ధవళేశ్వరం వద్ద ప్రదర్శించారు. దీనితయారుకు 450 రూపాయలు ఖర్చు అయిందట.

♦ ♦ ♦

బెంగుళూరు వద్ద రెండవ టెలిఫోనులుతయా రుచేసే ఫాక్టరీ నెలకొల్పటానికి ప్రభుత్వం ఆలో చిస్తున్నదని తెలియవచ్చింది.

♦ ♦ ♦

రైల్వే శాఖలో నూటికి అరవై మంది హిందీ తెలిసినవారున్న ప్రాంతాలలో హిందీ లో వ్యవహారకలాపాలు సాగించమని ఆదేశించి నట్లు శ్రీ షా నవాజ్ మంత్రి తెలియజేశారు.

బస్సు చార్జీల హెచ్చింపు అన్యాయం

రవాణాశాఖ మంత్రికి ప్రయాణీకుల సంఘం విజ్ఞప్తి

ప్రయాణీకులకు సౌకర్యాలనుకల్పించకుండా బస్సుఛార్జీ లను హెచ్చించబూనడం దారుణమని, ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ బస్సు ప్రయాణీకులసంఘంవారు ఒక విజ్ఞప్తి ద్వారా రవాణాశాఖ మంత్రిని కోరారు

శ్రీయుతులు జి. రామస్వామిరెడ్డి, చేబ్రోలు హనుమయ్య, లంకిరెడ్డి లక్ష్మారెడ్డి, యన్. వెంకటేశ్వర్లు (శాసనసభ సభ్యులు) న్యాయవాది శ్రీ రామయ్యపంతులు, సి. ఎన్. రామశర్మలతో కూడిన రాయబారవర్గము రవాణాశాఖమంత్రికి సమర్పించిన విజ్ఞప్తిలో అయిదుసంవత్సరాలలో బస్సుఛార్జీలు రెట్టింపు అయినాయన్నారు.

సమర్థతను పెంపొందించుటకు చర్యలు తీసుకోకుండా బస్సుఛార్జీలను హెచ్చించడము పనికిరాదని, ప్రజల తాహతును, సాధకబాధకాలను గమనించి, ఈ ప్రతిపాదనను విరమించుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ విజయవాడ 2 వ అడిషినల్ డి॥ మునసబు
కోర్టులో— O. S 282/50 E. P. 206/63
కళ్ళం బసవమ్మ — D. H. R
కళ్ళం సీతారామరెడ్డి J. D. R

పైనెంబరు మనోవర్తి డిక్రీ బాకీ క్రింద షెడ్యూలు ఆస్తి ది. 23-9-63 తేదీన పగలు 11 గంటలనుండి పై కోర్టు వారిచే వేలం వేయబడును. గానయెవ్వరయినను పాడుకొనవచ్చును.

షెడ్యూలు:- కృష్ణా డి॥ వుయ్యూరు సబు డి॥ వారి యిలాకా చాగంటిపాడుగ్రామం లోని యీ జె డి.ఆర్. తాలూకుయీ డి.హెచ్.ఆర్. మనోవర్తి ఛార్జీహక్కుకు లోబడి వేలం కావలసిన స్థిరాస్తి వివరం

1. డి. నెంబరు 106 య 2.03 సెంట్లు యీ గ్రామ పల్లపుభూమికి హద్దులు:-

తూర్పు.- జొన్నల రామిరెడ్డి భూమి.
దక్షిణం:- పంట కాలువ
పడమర:- కళ్ళం కృష్ణా రెడ్డిభూమి.
ఉత్తరం:- అవుతు శేషిరెడ్డిభూమి.

యీహద్దుల మధ్య య 2 03 సెంట్లు యీనాం పల్లపుభూమి.

యీ డి.హెచ్. ఆర్. కు గల 18 బస్తాల సంవత్సర మనోవర్తి ఛార్జీ హక్కుకున్ను యీ జె.డి.ఆర్ 14—7—54 న రు 3500 లకు డి 14-5-58న 3500కు చాగంటిపాడు శ్రీఆంజనేయ సకలార్థ సహకార పరపతి సంఘం వారికి ఛార్జి డిక్రీ దరిమిలా వుంచిన రెండు తనఖాలకున్ను లోబడి సర్కారుపాట రు 3000 లు.

డి॥ నెంబరు 156/17 య0.59 సెంట్లు యీ గ్రామ పల్లపుభూమికి హద్దులు.

తూర్పు:- కళ్ళం సాంబిరెడ్డిభూమి.
దక్షిణం:- డొంక.
పడమర:- గూడబోదె
ఉత్తరం:- కళ్ళం సత్యనారాయణరెడ్డి భూమి.

యీ హద్దుల మధ్య య 0-[illegible] సెంట్లు యీనాం పల్లంభూమి.

N. B. యీ D. H. R. కు గల పైన తెల్పిన మనోవర్తి ఛార్జి హక్కుకున్ను రెండు తనఖాలకున్ను లోబడి సర్కారుపాట రు700/-లు

ఆదిరాజు రఘుపతిరావు,
D. H. R. త॥ అడ్వకేట్.

గ్రామ్సు: 'పార్శిల్స్' ఫోను: 2378 పి.పి.

శ్రీ వేంకటేశ్వర ట్రాన్సుపోర్టు

(రిజిష్టర్డు)

గూడ్సు అండ్ పార్శిల్ సర్వీస్

27–23–29 గోపాలరెడ్డి రోడ్డు, **విజయవాడ-2**

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యపట్టణాలలో బ్రాంచీలు కలవు.

ది రోడ్ వర్ల్డ్ టైర్ వర్క్సు

ఫుల్ సర్కిల్ టైర్ రీ ట్రేడర్సు

విజయవాడ-2.

నాణ్యమైన రబ్బరుతో, నిపుణులైన పనివారిచే సకాలమున బాగుచేసి

గ్యారంటీ ఇవ్వగల సంస్థ.

ఒకసారి పనిచేయించిన మీకే తెలియగలదు.

A FAIR & FRESH OPPORTUNITY FOR

Lorry & Bus **Operaters**

TAJ TYRE FULL CIRCLE RETRADING CO.,

TRUNK ROAD - **GUNTUR**

Rates:-

20 x 6-50	-	Rs. 70
32 x 6	-	Rs. 80
34 x 7	-	Rs. 90
20 x 8-25	-	Rs. 110

Delivery in four days - jab guarenteed

Try once-you will be convinced.

Edited, Printed and Published by J. Bhaskara Rao, Ravaana Samaachar, Congress Office Road, Vijayawada-2 and Printed at Graama Swarajya Press, Vijayawada-2
Wrapper Printed at Sri Sarada Press, Vijayawada-2.